నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 23-11-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 89 | పేజీలు:4 | వెల: రూ.1/-

ఇంటర్ ప్రవేశాల గడువు మరోసారి పొడిగింపు

హైదరాబాద్ , నవంబర్ 22: తెలంగాణలోని ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి ఏడాది ప్రవేశాల గడువు మరోసారి పొడిగించారు.

ఇంటర్ ప్రవేశాల కోసం ఈ నెల 30వ తేదీ వరకు గడువు పొడిగిస్తున్నట్టు ఇంటర్మీడియట్ బోర్డు వెల్లడించింది. గడువు పొడిగింపు ఇదే చివరిసారని స్పష్టం చేసింది. ఆయా కాలేజీలు, యూనియన్ల విజ్ఞప్తుల మేరకు మరోసారి గడువు పొడిగించినట్లు ఇంటర్మీడియట్ బోర్డు పేర్కొన్నది.

ఎమ్మెల్యే కోటా టీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఏకగ్రీవ ఎన్నిక

హైదరాబాద్ , నవంబర్ 22: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేసిన ఆరుగురు టీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుత్తా సుఖేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, బండా ప్రకాశ్, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, పాడి కౌశిక్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ఆరుగురు అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

ఈ నెల 16న టీఆర్ఎస్ అభ్యర్థులు గుత్తా సుఖేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, బండా ప్రకాశ్, పాడి కౌశిక్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు నామినేషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అదే రోజు దాఖలు చేసిన మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. దీంతో టీఆర్ఎస్ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవమైంది.

బీజేపీ, కాంగ్రెస్ నేతలపై మంత్రి నిరంజన్ రెడ్డి ఫైర్

హైదరాబాద్ , నవంబర్ 22: తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ నాయకులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర రైతులను పట్టించుకోలేదన్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మూడేండ్లలో రూ. 3,384.95 కోట్ల రైతు బీమా పరిహారం అందించామని తెలిపారు. 67,699 మంది రైతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున అందించామన్నారు.

రైతుబంధు, రైతుబీమా, 24 గంటల నాణ్యమైన కరెంట్ వంటి పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయా? అని ప్రశ్నించారు. ఏడాదికి రూ. 60 వేల కోట్లు వ్యవసాయ అనుబంధ రంగాలకు ఖర్చు చేస్తున్నాం. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

హైదరాబాద్ పోలీసులపై గోవా ఎమ్మెల్యేలు ప్రశంసలు

హైదరాబాద్ , నవంబర్ 22: హైదరాబాద్ పోలీసులపై గోవా ఎమ్మెల్యేలు ప్రశంసల వర్షం కురిపించారు. శాంతి భద్రతలను కాపాడటంలో హైదరాబాద్ పోలీసులు బెస్ట్ అని గోవా ఎమ్మెల్యేలు కితాబిచ్చారు. బషీర్‌బాగ్‌లోని నగర పోలీసు కమిషనర్ ఆఫీస్‌ను గోవా అసెంబ్లీ స్పీకర్ రాజేశ్ పట్నేకర్ నేతృత్వంలోని ఎమ్మెల్యేల బృందం సందర్శించింది.

ఈ సందర్భంగా సీపీ అంజనీ కుమార్‌తో గోవా ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. హైదరాబాద్ నగరంలో వినాయక చవితి, శ్రీరామనవమి, ఈద్, మోహర్రం వేడుకలకు చేపట్టే పటిష్ట బందోబస్తు అద్భుతమని గోవా ఎమ్మెల్యేలు కొనియాడారు. నగర పోలీసులు తమ విధుల్లో నిమగ్నమై, శాంతిభద్రతలను కాపాడుతున్నారని సిటీ పోలీసులపై స్పీకర్ రాజేశ్ ప్రశంసలు కురిపించారు.

ఈ సందర్భంగా గోవా ఎమ్మెల్యేలను సీపీ అంజనీ కుమార్ శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పోలీసు కమిషనర్ ఆఫీసు సందర్శనతో పాటు తెలంగాణ అసెంబ్లీని కూడా గోవా ఎమ్మెల్యేల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా తెలంగాణ అసెంబ్లీ పనితీరు, ప్రత్యేకతలను గోవా స్పీకర్‌కు శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

డిసెంబర్‌లో తెలంగాణ హెల్త్ ప్రొఫైల్ ప్రారంభం : మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్ , నవంబర్ 22: డిసెంబర్ మొదటి వారంలో తెలంగాణ హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆ శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. ములుగు, సిరిసిల్ల జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని సూచించారు. తాత్కాలిక సచివాలయం బీఆర్కే భవన్‌లో వైద్యారోగ్య శాఖపై మంత్రి హరీశ్‌రావు సమీక్షించారు. ఈ సమావేశంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ వాకాటి కరుణ, హెల్త్ డైరెక్టర్ జీ శ్రీనివాస్ రావు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ రమేశ్ రెడ్డి, ఓఎస్‌డీ గంగాధర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ హెల్త్ ప్రొఫైల్ పక్కాగా రూపొందించాలి అని ఆదేశించారు. తెలంగాణ హెల్త్ ప్రొఫైల్‌లో ప్రస్తుతం ఎనిమిది టెస్ట్‌లు చేస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ డయాగ్నసిస్ సేవలను కూడా వినియోగించుకోవాలన్నారు. ఈ డయాగ్నసిస్‌లో ఉపయోగించే పరికరాల ద్వారా కచ్చితమైన ఫలితాలు వస్తాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ సేకరించే క్రమంలో ప్రతీ ఇంటికి ఆరోగ్య సమాచారం తీసుకోవాలన్నారు. నోడల్ ఆఫీసర్లను నియమించి వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు. ఏ వ్యక్తి ఆసుపత్రికి వెళ్లినా, లేదా ఏ వ్యక్తి ప్రమాదానికి గురైనా అతని ఆరోగ్య సమాచారం అంతా క్లౌడ్ స్టోరేజ్ నుండి తెప్పించుకునేలా ఉండాలని మంత్రి హరీశ్ రావు చెప్పారు. అదే రీతిలో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ హెల్త్ ప్రొఫైల్ సమాచారం పకడ్బందీగా సేకరిస్తే ప్రభుత్వం సమర్థవంతంగా ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించవచ్చు అనేది సీఎం కేసీఆర్ ఆలోచన అని చెప్పారు. సమాచారం పక్కాగా ఉంటే రాష్ట్రంలో ఏ ప్రాంతంలో, ఏ వ్యాధులు ఎక్కువ ఉన్నాయి. ఆ ప్రాంతంలో ఎలాంటి వైద్య సేవలు అవసరం, ఎలాంటి మందులు అవసరం, ఎలాంటి వైద్య నిపుణులు, అవసరమైన మెడికల్ డివైసెస్ అవసరమో తెలుస్తుందని హరీశ్‌రావు తెలిపారు.

హరీశ్‌రావుకు వైద్యారోగ్య శాఖ అధికారుల వివరణ

ములుగు, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో ప్రయోగాత్మకంగా హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమం వివరాలను హరీశ్‌రావుకు వైద్యారోగ్య శాఖ అధికారులు వివరించారు. ఈ జిల్లాలలో ప్రతీ వ్యక్తి ఆరోగ్య సమాచారం, ఆధార్ నెంబర్, డెమోగ్రాఫిక్ వివరాలు, షుగర్, బీపీతో పాటు ఇతర వ్యాధుల సమాచారం సేకరించనున్నట్లు తెలిపారు. ఈ సమాచారం వల్ల వ్యక్తుల ఆరోగ్యానికి సంబంధించిన రిస్క్ అసెస్మెంట్, హై రిస్క్ వాళ్లను గుర్తించడం జరుగుతుందన్నారు. అనంతరం వారికి అవసరమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలు పూర్తయిన తర్వాత వారి ఆరోగ్య సమాచారం డిజిటల్ రూపంలో క్లౌడ్ స్టోరేజి చేయనున్నట్లు పేర్కొన్నారు.

జర్నలిస్టులకు కరోనా సాయం 5.56 కోట్లు..

తెలంగాణ మీడియా అకాడమి జర్నలిస్టులకు అందించిన కొవిడ్ ఆర్థిక సహాయం మొత్తం 5కోట్ల 56 లక్షల 30 వేల రూపాయలకు చేరింది. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా కొవిడ్ బారిన పడిన జర్నలిస్టులను తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ మీడియా అకాడమి ఆదుకున్నదని మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు.

కరోనా తగ్గుముఖం పడుతున్న సమయంలో కూడా 4 నెలల కాలంలో ఇప్పటికీ 77 మంది కరోనా బారిన పడిన వారికి 7. 70లక్షలు మంగళవారం బ్యాంకులో జమ చేయనున్నట్టు తెలిపారు. మొత్తం 3,909 మంది జర్నలిస్టులకు కరోనా సాయం అందించామని తెలిపారు.

''రాష్ట్రంలోని అన్నిరంగాలను ప్రభావితం చేసిన కరోనా జర్నలిస్టులను కూడా తీవ్రంగా ఇబ్బందులపాలు చేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం –శిక్షణ కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి జర్నలిస్టులకు ఎదురైన కరోనా ఇబ్బందులను కొద్దిమేరకైనా తొలగించడానికి ప్రయత్నం చేసింది. అందులో భాగంగా ఇప్పటి వరకు కరోనా సోకిన 3909 మంది జర్నలిస్టులకి 5 కోట్ల 56 లక్షల 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించింది'' అని మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు.

భవన నిర్మాణాలు, కూల్చివేతలపై నిషేధం ఎత్తివేసిన ఢిల్లీ సర్కారు

న్యూఢిల్లీ, నవంబర్ 22: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కాస్త తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం నిర్మాణాలు, కూల్చివేతలపై ఉన్న నిషేధాన్ని ఎత్తి వేసింది. ఈ విషయాన్ని పర్యావరణ మంత్రి గోపాల్‌రాయ్ సోమవారం ప్రకటించారు. అయితే, దుమ్ము నియంత్రణకు సంబంధించిన నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే నోటీసు లేకుండా పనులు నిలిపివేయడంతో పాటు జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు. అయితే, పాఠశాలల పునః ప్రారంభం, ఢిల్లీ ప్రభుత్వ సిబ్బంది ఇంటి నుంచి పని చేయడం, దేశ రాజధానిలోకి ట్రక్కుల ప్రవేశంపై ఉన్న నిషేధంపై స్పందించిన ఆయన.. 24న నిర్ణయం తీసుకుంటామన్నారు. సీఎన్‌జీతో నడిచే వెయ్యి ప్రైవేటు బస్సులను అద్దెకు తీసుకున్నామని, వాటిపై 'పర్యావరణ్ బస్ సేవ' రాసి ఉంటుందని మంత్రి తెలిపారు. వాయు కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగుల వర్క్‌ఫ్రం హోం, టక్కులపై నిషేధాన్ని ఈ నెల 26 వరకు పొడగించింది. గాలి నాణ్యత క్షీణించిన రోజువారీ కార్మికులు ఎక్స్‌గ్రేషియా, సబ్సిడీ పథకాలు కోరుతూ నిర్మాణరంగ కార్మికుల సంఘ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఇదిలా ఉండగా.. దేశ రాజధానిలో కాలుష్యం కాస్త తగ్గింది. గాలి నాణ్యత సూచీ 307కు పడిపోయింది. గురుగ్రామ్, గ్రేటర్ నోయిడా, ఘరీదాబాద్, నోయిడాల్లో ఏక్యూఐ 318, 213, 326, 268గా రికార్డయ్యింది.

ఆందోళన ఇప్పుడే ఆగదు : రాకేశ్ తికాయిత్

న్యూఢిల్లీ, నవంబర్ 22:ఎంఎస్‌పీ (కనీస మద్దతు ధర) గ్యారెంటీ చట్టం, విత్తన బిల్లుకు సంబంధించిన డిమాండ్లను కేంద్రం ఆమోదించే వరకు.. ఆందోళన ఆగదని భారతీయ కిసాన్ యూనియన్ (బీకేయూ) నేత రాకేశ్ తికాయిత్ స్పష్టం చేశారు. ప్రభుత్వం మాతో చర్చలు జరుపాలి, లేకుంటే మేం ఇంటికి వెళ్లమని తికాయిత్ అన్నారు. ఇప్పటికే సంయుక్త కిసాన్ మోర్చా కేంద్రం ముందు ఆరు డిమాండ్లను ఉంచింది.

కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ, లఖింపూర్ ఖేరీ హింసాత్మక ఘటనలో కేంద్ర హోంశాఖ మంత్రి అజయ్ మిశ్రాను తొలగించాలని, రైతులపై పెట్టిన కేసులను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రైతు ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన ఆందోళనకారులకు స్మారక చిహ్నం నిర్మించాలని, విద్యుత్ సవరణ చట్టం బిల్లును సైతం ఉపసంహరించాలని పేర్కొంటున్నారు. మూడు వివాదాస్పద చట్టాలను పార్లమెంట్‌లో అధికారికంగా రద్దు చేసే వరకు నిరసనకారులు స్పష్టం చేశారు.

అయితే, మోదీ నిర్ణయానికి ధన్యవాదాలు తెలుపుతూ ఎస్‌కేఎం ఆదివారం లేఖ రాసింది. 11 రౌండ్ల చర్చల తర్వాత.. ద్వైపాక్షిక పరిష్కారం కంటే ఏకపక్ష మార్గాన్ని ఎన్నుకున్నారని ఆరోపించింది. ఎంఎస్‌పీ చట్టం, విద్యుత్ బిల్లు, రైతుల కుటుంబాలకు నష్ట పరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. తమతో ప్రభుత్వం చర్చలు జరిపే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేసింది. గతేడాది నవంబర్ నుంచి వందలాది మంది రైతులు ఢిల్లీలోని సింగు, టిక్రి, ఘాజీపూర్ సరిహద్దుల్లో రైతులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే.

బ్రేకులు ఫెయిలై ట్రక్కు బోల్తా.. అంత్యక్రియలకు వెళ్తూ ఐదుగురు దుర్మరణం..!

ఐజ్వాల్, నవంబర్ 22: ఈశాన్య రాష్ట్రమైన మిజోరంలోని ఖౌజ్వాల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బంధువు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు 19 మందితో వెళ్తున్న ఓ ట్రక్కు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న గోతిలో పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మరో వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఒకే గ్రామానికి చెందిన 19 మంది రాబుంగ్ గ్రామంలో మరణించిన తమ బంధువు అంత్యక్రియల కోసం ఓ ట్రక్కు మాట్లాడుకుని వెళ్తుండగా ఈ ఉదయం 9.30 గంటలకు రాబుంగ్‌కు కేవలం కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగింది. ట్రక్కు బ్రేకులు ఫెయిలవడమే ప్రమాదానికి కారణమని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.

కేంద్ర పౌరసరఫరాల శాఖ కార్యదర్శిని కలిసిన సీఎస్

హైదరాబాద్ , నవంబర్ 22: ధాన్యం కొనుగోలుపై సీఎస్ సోమేశ్ కుమార్ కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ సెక్రటరీ సుధాన్ష్ పాండేను ఢిల్లీలోని కృషి భవన్ లో కలిసారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి అనీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ తెలంగాణలో ధాన్యం ఉత్పత్తి, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.

నిజామాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి కవిత

నిజామాబాద్,నవంబర్ 22: ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి కల్వకుంట్ల కవిత ఖరారు అయ్యారు. నిజామాబాద్ స్థానిక సంస్థల కోటలో ఆమెను ఎంపిక చేస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు కవిత నామినేషన్ వేయనున్నారు. ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటాలోనే ఆమె ఎమ్మెల్సీగా ఉన్నారు. త్వరలో ఆమె పదవి కాలం ముగియనుండటంతో గులాబీ బాస్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు.

దీంతో మరోసారి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆమెను బరిలో దింపుతున్నారు. ఎమ్మెల్యే కోటాలో సీఎం కేసీఆర్ ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసిన చేసిన విషయం తెలిసిందే.

కాగా 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ చేతిలో కవిత ఓటమిపాలయ్యారు. అప్పటి నుంచి ఆమె ప్రత్యక్ష రాజకీయాలకు కొంత కాలం దూరంగా ఉన్నారు. నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ భూపతిరెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లడంతో అనర్హత వేటుపడింది. దీంతో ఆ స్థానం ఖాళీ కావడంతో అక్కడి నుంచి కవిత ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అయితే ఆమె పదవీ కాలం వచ్చే ఏడాది జనవరి 4తో ముగియనుంది. ఇప్పటికే స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఇప్పుడు మళ్లీ అదే స్థానం నుంచి ఆమెకు అవకాశం దక్కింది.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 9 ఐఫోన్లు స్వాధీనం

హైదరాబాద్ , నవంబర్ 22: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా షార్జా నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడు ఐఫోన్లను స్మగ్లింగ్ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రూ. 8.37 లక్షల విలువ చేసే 9 ఐఫోన్లను(తిఖష్టనీనివ 13 ఖతీనీ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఐఫోన్లను స్మగ్లింగ్ చేస్తున్న ప్రయాణికుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఆ చిన్నారులను ఆదుకోండి.. మంత్రి కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్ , నవంబర్ 22: మహబూబాబాద్ జిల్లాకు చెందిన దంపతులు విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో.. వారి ఇద్దరు అమ్మాయిలు అనాథలయ్యారు. ఆ చిన్నారులను ఆదుకోవాలని తెలంగాణ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులకు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు మంత్రి కేటీఆర్ ట్వీట్ ద్వారా విజ్ఞప్తి చేశారు. వివరాల్లోకి వెళ్తే నెంగారం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన అనపర్తి ఉపేందర్(32), తిరుపతమ్మ(32) దంపతులకు శ్యామల(8), బిందు(6) అనే ఇద్దరమ్మాయిలు ఉన్నారు. అయితే శుక్రవారం రాత్రి తిరుపతమ్మ బట్టలను ఉతికింది. అనంతరం వాటిని జీఐ వైర్‌పై ఆరేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. భార్యను ప్రాణాలు కాపాడేందుకు ఉపేందర్ ప్రయత్నించగా.. ఇద్దరూ చనిపోయారు. ఇక వీరిద్దరి అంత్యక్రియలను శ్యామల, బిందునే చేశారు

చరితలో నేటినిజం



కౌముకి వలె వెలుగొందుచు
చూడకమును బోలు పూర్ణ చంద్రికకొరకై
చేయి పిల్లల సూగించెడి
"గజాదిత్తును పలంచి తెల్పుట్టిపెదవన్ !!

(నవంబర్ 23 నటి గీతాదేవి జయంతి...)

-రాధశ్రీ

సెల్: 9494481210

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ భాషాసాంస్కృతిక శాఖ

మరియు

రాజావాసిరెడ్డి ఫౌండేషన్ సౌజన్యంతో

శ్రీమతి రాజావాసిరెడ్డి మల్లీశ్వరి రచించిన



గజళ్ళ సమాలోచన

23.11.2021 మంగళవారం సాయంత్రం 5.30 గం.లకు మినీహాల్, ఫస్ట్‌ఫ్లోర్, రవీంద్రభారతి

అధ్యక్షులు : శ్రీ ఇసనాక మురళీధర్
రచయిత, అనువాదకులు, ప్రచురణకర్త, సామాజిక కార్యకర్త

ముఖ్యఅతిథి : శ్రీ మామిడి హరికృష్ణ
తెలంగాణా రాష్ట్రప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు, కవి, రచయిత

గౌరవ అతిథి : శ్రీ బిక్కి కృష్ణ
సుప్రసిద్ధ గజల్ కవి, గజల్ విమర్శకులు, సీనియర్ పాత్రికేయులు, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు

ప్రత్యేక అతిథులు : శ్రీమతి పలవలి విజయలక్ష్మిపండిట్
ప్రముఖ కవయిత్రి, అధ్యక్షురాలు విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్

శ్రీ బైసా దేవదాసు
నేటినిజం పత్రికా సంపాదకులు

ఆత్మీయ అతిథులు : శ్రీ వల్లూరి రాఘవ
కవి, రచయిత, సీనియర్ పాత్రికేయులు, ఏబిఎన్

శ్రీ చక్రవర్తి
బహు సాహితీ ప్రక్రియల రచయిత, విశ్రాంత ఉపాధ్యాయులు

శ్రీమతి శాంతికృష్ణ
గజల్ కవయిత్రి, ముఖపుస్తకంలో తెలుగు సాహితీ వనం నిర్వాహకురాలు

రాజావాసిరెడ్డి ఫౌండేషన్ సంస్థాపకురాలు
శ్రీమతి రాజావాసిరెడ్డి మల్లీశ్వరి
సుప్రసిద్ధ గజల్ కవయిత్రి, రచయిత్రి, సుప్రసిద్ధ భాషావేత్త, సాహితీవేత్త, సమీక్షకురాలు

ఆహ్వానం పలుకుతున్నది
దామరాజు నాగలక్ష్మి
సాహిత్యాభిలాషి

అందరూ ఆహ్వానితులే

నిశ్శబ్ద విపత్తుగా ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్

(నవంబర్ 18-24 'ప్రపంచ ఆంటీ-మాక్రోబియల్ అవగాహన వారం' సందర్భంగా)

ముఖ్యమైన 10 ప్రపంచ ప్రజారోగ్య సమస్యల్లో ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్, ఏయంఆర్ (ఆంటీమైక్రోబియల్ ఔషధాల పట్ల నిరోధకత)ను ఒకటిగా గుర్తించిన ఐరాస ప్రతి ఏట 18-24 నవంబర్‌ల మధ్య 'ప్రపంచ ఆంటీ-మైక్రోబియల్ అవగాహన వారం'గా 2020 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది. ఆంటీ-మైక్రోబియల్ నిరోధక శక్తి సమస్య కోవిడ్-19 విపత్తు కాలంలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. బాక్టీరియా, వైరస్, ఫంగీ, పరాన్నజీవులు (పారసైట్స్) లాంటి సూక్ష్మజీవులు కలిగించే సాంక్రమిక రోగాలను నయం చేసే ఔషధాలను 'ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్' అంటాం.

కాలానుగుణంగా సూక్ష్మజీవులలో వచ్చే మార్పులతో ఆంటీ-మైక్రోబియల్ ఔషధాల పట్ల సూక్ష్మజీవులు నిరోధకతను ప్రదర్శిస్తూ, ఆ డ్రగ్స్‌కు లొంగకుండా మె?ండికేయడంతో అంటువ్యాధుల తీవ్రత పెరిగి ప్రాణాంతక స్థాయికి చేరడంతో పాటు 'నిశ్శబ్ద విపత్తు'గా ఏడాదికి 70 లక్షల మరణాలు నమోదవుతున్నాయి. 2050 వరకు 10 మిలియన్ల మరణాలు కూడా సంభవించే ప్రమాదం, ముఖ్యంగా వీటిలో 90 శాతం ఆసియా/ఆఫ్రికా దేశాల్లో, ఎదురు కావచ్చని వైద్య నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. ఆంటీ-మైక్రోబియల్ నిరోధకత పెరగడానికి కారణాలుగా ఔషధాలను మితిమీరిన మోతాదుల్లో వాడడం, దుర్వినియోగం చేయడం, సురక్షిత నీరు అందక పోవడం, పారిశుధ్యం సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత లాంటి అవలక్షణాలతో మానవాళి, జంతువులు (పశువులు, కోళ్లు, మేకలు, గొర్రెలు, చేపలు, పందులు, రెయ్యలు, పక్షులు, ఆక్వాకల్చర్), వ్యవసాయ పంటలు (పండ్ల తోటలు, వ్యవసాయ క్షేత్రాలు) ప్రమాదంలో పడుతున్నది. 2000 నుంచి 2015 మధ్య కాలంలో ఆంటీబయాటిక్స్ వాడకం 65 శాతం పెరగడం నమోదైందని, 2030 నాటికి 200 శాతం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. అలాగే 2017-2030 మధ్య జంతువులకు వాడే ఆంటీబయాటిక్స్ 12 శాతం పెరగవచ్చనే అశుభ వార్తలు వింటున్నాం.

ప్రపంచ ఆంటీ-మైక్రోబియల్ అవగాహన వారం-2021' నినాదంగా 'అవగాహన పెంచుదాం, నిరోధకతను ఆపుదాం (స్ప్రెడ్ అవేర్‌నెస్, స్టాప్ రెసిస్టెన్స్)' అనబడే అంశాన్ని తీసుకుంటూనే, 'గో బ్లూ' అనే ప్రచారాంశంతో అవగాహనలు నిర్వహించుట జరుగుతున్నది. ఈ ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్ పట్ల అవగాహన నిమిత్తం పౌరసమాజం, ప్రభుత్వ యంత్రాంగం, పని స్థలాలు, స్వచ్ఛంధ సంస్థలు, వైద్య నిపుణులు, వెటర్నరీ వైద్యులు, రైతులు, ఫార్మసిస్టులు, విద్యావేత్తలు, యువజన సంఘాలు, సీనియర్ సిటిజన్స్, వయోజనులు, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుంది.

కోవిడ్-19 వ్యాధిగ్రస్థుల్లో 7 శాతం మందికి బ్యాక్టీరియా సాంక్రమిక వ్యాధులు కలుగగా, 72 శాతం మంది రోగులకు అనవసరంగా ఆంటీ-బయాటిక్స్ ఔషధాలు ఇవ్వడం జరిగిందని, ఇలాంటి వ్యక్తులకు భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితులు రావచ్చని హెచ్చరిస్తున్నారు. గత 80 ఏండ్లుగా అత్యంత ప్రభావితంగా వాడుతూ చికిత్సలో ఉపయోగపడిన ఆంటీ-మైక్రోబియల్ ఔషధాలు నేడు నిరోధకతను ఎదురుకొంటూ పని చేయకుండా పోవడం సర్వసాధారణం అవుతున్నది. సాధారణ అంటువ్యాధులలను కూడా నయం చేయలేని దుస్థితి ఎదురవుతున్నది. శస్త్రచికిత్సలు ప్రమాదకర స్థాయికి చేరడం, ఆంటీ-బ్యాక్టీరియల్ డ్రగ్స్, ఆంటీబయాటిక్స్ పని చేయకపోవడం రాబోయే సంక్షోభానికి సంకేతంగా జాగ్రత్త పడాలి.

సూక్ష్మజీవులతో సంక్రమించే వ్యాధులను అదుపు చేయగల ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ గత శతాబ్దం నుంచి మన అంటువ్యాధులను అదుపు చేయగలిగాయి. నేడు కాలక్రమంలో సూక్ష్మజీవుల్లో వస్తున్న మార్పులతో ఔషధాలు పని చేయకుండా నిర్వీర్యం కావడం విచారకరం. ఆంటీబయాటిక్స్, ఆంటీవైరల్, ఆంటీబ్యాక్టీరియల్, ఆంటీఫంగల్, ఆంటీపారాసైటిక్స్ లాంటి ఔషధాల పట్ల సూక్ష్మజీవులు నిరోధకతను పెంచుకున్నపుడు వ్యాధులను అదుపు చేయడం వైద్య నిపుణలకు కష్టం అవుతున్నది.

ఇలాంటి ఆంటీమైక్రోబియల్ మందులు పని చేయని యెడల రోగులు/జంతువులు/పంటలకు తగు చికిత్స లేదా మార్గం అందక ప్రాణాలు కూడా పోయే దుస్థితి చూస్తున్నాం. వైద్యుల సలహాలు లేకుండా ఆంటీబయాటిక్స్ లాంటి ఔషధాలను వాడరాదని తెలుసుకోవాలి. ఆంటీబయాటిక్ ఔషధాల నిరోధకతను నియంత్రిణచడానికి చేతులను శుభ్ర పరుచుకోవడం, వ్యక్తిగత శుభ్రతను పాటించడం, పరిశుద్ధ ఆహారం తీసుకోవడం,

తగు టీకాలు తీసుకోవడం, పరిసరాల పరిశుభ్రత, వ్యాధిగ్రస్థులను తాకకపోవడం, సురక్షిత లైగింక సంబంధాలు కలిగి ఉండడం లాంటి తగు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆంటీమైక్రోబియల్ ఔషధాల పట్ల నిరోధకత వల్ల ప్రజలు, పశుసంపద, మత్స్యసంపద, పాడిపరిశ్రమ, ఆక్వాకల్చర్, హార్టీకల్చర్, పండ్ల తోటలు పర్యావరణ వ్యవస్థలు దెబ్బతినడం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నవి. విచక్షణారహితంగా ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ వాడడం, అధిక మోతాదులో వాడడం, వైద్యుల సూచనలు లేకుండా వాడడం లాంటి జాగ్రత్తలతో ఔషధ నిరోధకతను కట్టడి చేద్దాం. రాబోయే రోజుల్లో ఆంటీమైక్రోబియల్ నిరోధకతను అదుపు చేస్తూ మానవాళి, జంతు, పంటల ఆరోగ్యాలకు పట్టం కడదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

'ఐఎన్ఎస్ విశాఖపట్నం' ను ప్రారంభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 22:దేశీయం గారూపొందించిన 'ఐఎన్ఎస్ విశాఖపట్నం' ను ఈరోజు న ప్రారంభించినందువల్ల ఈ దినాన్ని ఒక గర్వకారణమైనటువంటి దినం గా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభివర్ణించారు. రక్షణ రంగాన్ని ఆధునికీకరించే ప్రయాన లుపూర్తి శక్తి తో కొనసాగుతాయి అని ఆయనపునరుద్ఘాటించారు.

"రక్షణ రంగం లో స్వయంసమృద్ధం గా మారేందుకు సాగుతున్న శోధన లో ఈ రోజుభారతదేశాని కి ఒక గర్వకారణమైనటువంటి రోజు. ఐఎన్ఎస్ విశాఖపట్నం ను భారతీయ నౌకాదళానికి అప్పగించడం జరిగింది. దీనిని దేశీయం గా రూపొందించడమైంది. ఇదిమన భద్రత యంత్రాంగాన్ని పటిష్ట పరచనుంది కూడాను. రక్షణ రంగాన్ని ఆధునికీకరించే దిశ లో మన ప్రయత్నాలు పూర్తి శక్తితో కొనసాగుతాయి." అని పేర్కొన్నారు.

దిల్లీహాట్‌లో కొనసాగుతున్న ట్రైబ్స్ ఇండియా ఆదిమహోత్సవ్‌లో ప్రామాణికమైన గిరిజన వంటకాల విశిష్ట రుచులు

న్యూఢిల్లీ, నవంబర్ 22:గిరిజన హస్తకళలు, సంస్కృతి, వాణిజ్య ఉత్సవమైన ఆది మహోత్సవం న్యూఢిల్లీలోని ఐఎన్ఎ, దిల్లీహాట్‌లో 30 నవంబర్ 2021 వరకు కొనసాగనుంది. ఈ ప్రదర్శన ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుంది. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోన్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి జన జాతీయ గౌరవ్ దివస్‌గా ప్రకటించిన నవంబర్ 15న ప్రారంభించారు.

గిరిజన జీవితంలో అత్యంత ఆసక్తికరమైన అంశాలలో భిన్న జాతులకు ప్రత్యేకమైన, ప్రామాణిక వంటకాల శ్రేణి. న్యూఢిల్లీలోని దిల్లీ హాట్ లో కొనసాగుతున్న గిరిజన ఇండియా ఆది మహోత్సవ్‌లో ప్రధాన ఆకర్షణగా నిజమైన గిరిజన వంటకాలు నిలిచాయి. వార్షికోత్సవమైన జాతీయ గిరిజన ఉత్సవంలో దేశం నలుమూలలకు చెందిన ఆసక్తికరమైన, రుచికర వంటకాలను ప్రదర్శిస్తారు. దిల్లీ హాట్‌ను సందర్శించిన ప్రజలంతా, దేశంలోని సిక్కిం, ఉత్తరాఖండ్, తెలంగాణ, తమిళనాడు, నాగాలాండ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలకు చెందిన ఫుడ్ స్టాల్స్ ఉన్న ఆది వ్యంజన్ విభాగం వద్ద గుమిగూడుతున్నారు.

గిరిజన సమాజాలకు ప్రకృతితో సన్నిహిత సంబంధం ఉంటుంది; వారి నిరాడంబరత, ప్రకృతి పట్ల వారికి ఉన్న గౌరవం వారి ఆహారానికి కూడా వర్తించి, కొనసాగుతుంది. ఇదే గౌరవం వారి వంటకాలలో ప్రతిఫలిస్తుంది; గిరిజనులు తమ ఆహారాన్ని పవిత్రంగా పరిగణిస్తారు. గిరిజన వంటకాలు ఆసక్తికరమైనవే కాదు, అవి సమతుల్యతతో, పౌష్టికతతో నిండి ఉంటాయి.

అది రాజస్థాన్‌కు చెందిన దాల్ బాటీ చుర్మ లేదా లిట్టి చోఖా, లేదా జార్ఖండ్‌కు చెందిన తాప్డీ రోటీ లేదా ఉత్తరాఖండ్ కు చెందిన కాధి కావచ్చు, గిరిజన ఆహారం నిరాడంబరంగా, పౌష్టికతతో, రుచికరంగా ఉంటుంది.

భిన్న గిరిజన తెగలు, విభిన్న చిరుధాన్యాలకు ప్రాధాన్యత ఇస్తారు. కనుక, ప్రధాన చిరుధాన్యాలతో, లేదా ఇతర చిరుధాన్యాలతో చేసిన రాగి పకోడీలు, జార్ఖండ్‌కు చెందిన మద్వా రోటీలు, తమిళనాడుకు చెందిన రాగి, ఇడ్లీలు, దోశల వంటి వంటకాలు అందుబాటులో ఉన్నాయి.

గత కొద్ది రోజులుగా, ఇతర వంటకాల కన్నా కొన్ని మాత్రమే ఎక్కువ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చాప్డా చట్నీ లేదా ఎర్ర చీమల చట్నీని చాలామంది ఇష్టపడుతున్నారు. ఎర్ర చీమలతో చేసిన చాప్డా చట్నీ, రుచికరంగా ఉండటమే కాక వ్యాధులను నిరోధించడంలో తోడ్పడుతుందని భావిస్తున్నారు.

మహువా వంటకాల పట్ల కూడా ఎక్కువ ఆసక్తి కనిపించింది. మధ్య, పశ్చిమ భారతదేశంలోని అటవీ ప్రాంతాలలో మహువా చెట్లు సాధారణంగా అందుబాటులో ఉంటాయి.

అందుకే మహువా టీ నుంచి మహువా షకర్‌పారా వరకు భిన్న మహువా వంటకాలు కనిపించడంలో ఆశ్చర్యం లేదు. దేశం నలుమూలల నుంచి వచ్చిన విలక్షణమైన, రుచికరమైన ధుస్కా (బియ్యపు పిండితో చేసిన చక్కిలాల వంటి వంటకం), బంజారా, బిర్యానీ, థాప్డీ రోటీ, హెర్బల్ టీలు, అరకు కాఫీ వంటి వాటిని తిని, తాగి ఆనందించవచ్చు.

ఆదిమహోత్సవ్‌ను సందర్శించి, వోకల్ ఫర్ లోకల్ (స్థానికత కోసం గళమెత్తండి) ఉద్యమానికి మద్దతునిచ్చి, స్వయం సమృద్ధ భారతాన్ని నిర్మించేందుకు తోడ్పడండి. ఛ బై ట్రైబల్ (గిరిజన ఉత్పత్తులు కొనండి).

విజయవంతంగా ఐకానిక్ వీక్ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

న్యూఢిల్లీ, నవంబర్ 22:వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆహార మరియు ప్రజాపంపిణీ శాఖ భారతదేశానికి స్వాతంత్ర్యం పొందిన 75 సంవత్సరాలను స్మరించుకుని నవంబర్ 15, 2021 నుండి నవంబర్ 21, 2021 వరకు ఐకానిక్ వీక్ 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'గా జరుపుకుంది.

ఐక్య భారత స్ఫూర్తిని స్మరించుకునేందుకు వారం రోజుల పాటు అనేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అలాగే డిపార్ట్‌మెంట్ పరిధిలోని వివిధ సంస్థలు ఏడాది పొడవునా కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉంటాయి.

వేడుకల మొదటి రోజున కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ఉ ప్రజాపంపిణీ మరియు జౌళి శాఖ మంత్రి పీయూష్ గోయల్ కార్యాలయ భవనం, కర్ణాటకలోని డివిజనల్ ఆఫీస్ హుబ్బల్లి మరియు తమిళనాడులోని తంజావూరులో ఫుడ్ సెక్యూరిటీ మ్యూజియంను వాస్తవంగా ప్రారంభించారు.

కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రసంగంలో "మన దేశంలో ఆహార భద్రత నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై పనిచేయడమే కాకుండా, వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలను చేరువ చేయడంలో మరియు వారిని వాటాదారులకు పరిచయం చేయడంలో వారు సమానమైన ఆసక్తిని కనబరుస్తున్నారని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలో ఆ విషయాన్ని గమనించానని" సంతోషించారు.

వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ఉ ప్రజా పంపిణీ, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విన్ కుమార్ చౌబే మరియు వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ఉ ప్రజా పంపిణీ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీమతి సాధ్వి నిరంజన్ జ్యోతి కూడా వర్చువల్‌గా కార్యక్రమానికి హాజరయ్యారు.

మరొక కార్యక్రమంలో, ఆజాదీ కా అమృత్ మహోత్సవ వేడుకలో భాగంగా నవంబర్ 16, 2021న కాన్పూర్‌లోని నేషనల్ షుగర్ ఇన్‌స్టిట్యూట్ 50వ స్నాతకోత్సవ వేడుకను శ్రీ గోయల్ వర్చువల్‌గా ప్రారంభించారు.

"చక్కెర పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక మరియు చక్కెర పరిశ్రమ నిపుణులుగా మీరు ఆత్మనిర్భరను రైతులు, గ్రామాలు మరియు దేశానికి తీసుకురావడంలో కీలకం" అని ఆయన విద్యార్థులతో ప్రసంగం సందర్భంగా తెలిపారు.

కాన్పూర్‌లో జరిగిన కార్యక్రమానికి వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ఉ ప్రజాపంపిణీ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్ర మంత్రి (ఎంఓఎస్) శ్రీమతి సాధ్వి నిరంజన్ జ్యోతి కూడా భౌతికంగా హాజరయ్యారు.

'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' వేడుకలో భాగంగా తన తొలి ఈశాన్య పర్యటన సందర్భంగా శ్రీ గోయల్ మణిపూర్ ఇంఫాల్ తూర్పు జిల్లాలోని ఒలింపిక్ రజత పతక విజేత సాయికోమ్ మీరాబాయి చాను స్వగ్రామంలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ అంచనా వ్యయం రూ. 30 కోట్లు మరియు నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎన్‌హెచ్‌డిపి) కింద ఇది ఏర్పాటు చేయబడుతుంది.

భారత గడ్డపై ఐఎస్ఏ తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన బిష్ణుపూర్ జిల్లాలోని మోయిరాంగ్‌లో చేనేత మరియు హస్తకళల గ్రామాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కూడా ఆయన ప్రకటించారు. స్వాతంత్ర్య సమరయోధులకు, ముఖ్యంగా ఐఎన్ఏ సైనికులకు తగిన నివాళులు అర్పిస్తామని ఆయన అన్నారు.

మణిపూర్ ప్రభుత్వ డెవలప్‌మెంట్ కమిషనర్ (హస్తకళ) మరియు ఇంఫాల్‌లో కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన థీమాటిక్ ఎగ్జిబిషన్ ఆఫ్ క్రాఫ్ట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ గోయల్ ఈ ప్రకటనలు చేశారు.

మణిపూర్ మరియు గౌహతిలో ఐకానిక్ వీక్ కింద జరిగిన 'జనజాతి గౌరవ్ దివస్'కు ఆయన హాజరయ్యారు.

వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మరియు పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే కూడా వారోత్సవాల సందర్భంగా అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ప్రొక్యూర్‌మెంట్ కార్యకలాపాలు మరియు డిబిటికి సంబంధించిన వెబ్‌నార్‌కు హాజరైనప్పుడు ఆయన డిబిటి కార్యకలాపాలతో సహా సేకరణ కార్యకలాపాలపై ఒక షార్ట్ ఫిల్మ్‌ను ప్రారంభించాడు.

శ్రీ చౌబే బీహార్‌ను కూడా సందర్శించారు, అక్కడ ఆయన 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అస్సాంలోని చాంగ్‌సారిలో 50,000 ఎంటిల ఆధునిక రైల్-లింక్డ్ గ్రాండ్ సిలోను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆహార ధాన్యాల నిల్వ, సుస్థిరత కోసం అస్సాంలో ఇంత గొప్ప ఎస్ఐఎల్ఓను నిర్మించడం గొప్ప కార్యక్రమమన్నారు.

శ్రీ చౌబే గురుగ్రామ్‌లో ఆహార ధాన్యాల నమూనాల ఇంటి పరీక్ష కోసం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ)కు చెందిన మొట్టమొదటి స్టేట్ ఆఫ్ ఆర్ట్ క్వాలిటీ కంట్రోల్ లాబొరేటరీని ఏర్పాటు చేశారు.వీటితో పాటు డిఎఫ్‌పిడి యొక్క వివిధ విభాగాల ద్వారా ఇతర కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి.

ఢిల్లీలోని జర్నలిస్టులు మరియు మీడియా వ్యక్తుల కోసం డిఎఫ్‌పిడి ఉత్తరప్రదేశ్‌లోని సరసమైన ధరల దుకాణాలకు క్షేత్ర సందర్శనను నిర్వహించింది. ఎఫ్‌సిఐ యొక్క వివిధ కార్యకలాపాలు, సేకరణ మరియు ప్రజా పంపిణీ వ్యవస్థ ఎలా జరుగుతుందో జర్నలిస్టులకు అవగాహన కల్పించారు.

ఐక్యరాజ్యసమితి వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్‌తో కలిసి 'ఆహార భద్రతను నిర్ధారించడానికి పిడిఎస్ సంస్కరణలలో భారతదేశం యొక్క ప్రయాణం' అనే అంశంపై వెబ్‌నార్ నిర్వహించబడింది. ఉన్నత స్థాయి నిపుణులు వెబ్‌నార్‌లో పాల్గొన్నారు. మరియు భారతదేశంలో సాంకేతికత ఆధారిత పిడిఎస్ సంస్కరణల ప్రయాణం, కొవిడ్-19 సంక్షోభ సమయంలో ఆహార భద్రతను నిర్ధారించడంలో భారతదేశ అనుభవం, ఆహార వృధా మరియు నిల్వ సమస్యలను పరిష్కరించడానికి సరఫరా గొలుసు సంస్కరణలు ఉ ఆవిష్కరణలు మరియు కార్యకలాపాల పరిశోధన పాత్ర, కృత్రిమ మేధస్సు మరియు డిపిడిఎస్ రూపాంతరంలో ఇతర కొత్త సాంకేతికతలపై చర్చించారు.

రైతులు, స్వయం సహాయక బృందాలతో ముఖాముఖిగా'చెరకు సాగులో ఉత్తమ పద్ధతులు' అనే అంశంపై మరో వెబ్‌నార్‌ను ఏర్పాటు చేశారు. డిఎఫ్‌పిడి 'చెరకు సాగులో ఉత్తమ పద్ధతులు'పై చెరకు రైతులతో వర్చువల్ సంభాషణ చేసింది. అలాగే ఉత్తమ నగదు ప్రవాహం కోసం చక్కెర మిల్లులు మరింత ఇథనాల్‌ను ఉత్పత్తి చేయాలని, తద్వారా స్థిరమైన పరిశ్రమకు భరోసా ఇవ్వాలని కోరారు. అధిక దిగుబడినిచ్చే రకాలను ఉపయోగించడం, బిందు సేద్యం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి వారి ఉత్తమ పద్ధతులను రైతులు శాఖతో పంచుకున్నారు.

ఈ-ఎన్‌డబ్లుఆర్ ప్రయోజనం మరియు గిడ్డంగుల రిజిస్ట్రేషన్ ప్రయోజనంపై మరొ ముఖాముఖి నిర్వహించబడింది. 120 మందికి పైగా వెబ్‌నార్‌కు హాజరయ్యారు. ఈ కార్యక్రమం సందర్భంగా డివిజన్ డబ్లుడిఆర్ఏతో రిజిస్ట్రేషన్ ఫీజులను ఎఫ్‌పిఓలు/పిఏసిఎస్/ఎన్‌హెచ్‌జిలకు గణనీయంగా రూ.500కు తగ్గించింది. ఇతర సంప్రదాయ గిడ్డంగుల్లో అది రూ. 5000 నుండి రూ. 30,000/-ఉంటుంది.

వర్చువల్ కార్యక్రమాలే కాకుండా, భౌతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. అందులో భాగంగా సమర్థవంతమైన నిల్వ మరియు నాణ్యత నియంత్రణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో 30 మంది రైతులు పాల్గొన్నారు. హామూర్‌లోని ఇండియన్ గ్రెయిన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐజీఎంఆర్ఐ) ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. దేశంలో గత 75 ఏళ్లలో ఆహార భద్రత నిర్వహణలో ఆ శాఖ పాత్రను, ఆహారధాన్యాల యొక్క వివిధ క్రమాలను మరియు బలవర్ధకమైన బియ్యం యొక్క ప్రాముఖ్యతను పంచుకోవడం ఈ కార్యక్రమం యొక్క థీమ్.

అలాగే ఎన్ఎఫ్ఎన్ఏ విభాగం వారన్సిలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ ఐకానిక్ వీక్ కింద కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ అవగాహన కార్యక్రమం మహిళలు మరియు పిల్లలను లక్ష్యంగా చేసుకుంది. బలవర్ధకమైన బియ్యం యొక్క ప్రాముఖ్యత గురించి సదస్సులో పాల్గొన్నవారికి అవగాహన కల్పించింది.

పైన పేర్కొన్న వేడుక కాకుండా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) దేశంలోని రెవెన్యూ జిల్లాల్లో 624 కార్యక్రమాలను ప్రణాళిక చేసింది. వీటిలో దాదాపు 140 కార్యక్రమాలు ఇప్పటికే నిర్వహించబడ్డాయి. మిగిలిన కార్యక్రమాలు సంవత్సరంలో నిర్వహించబడతాయి.

విజృంభిస్తోన్న కరోనా..యూరప్ లో లాక్ డౌన్..!

న్యూఢిల్లీ, నవంబర్ 22:ప్రపంచదేశాలన్నీ కరోనా ధాటికి అతలాకుతలమయ్యాయి..ఇప్పుడిప్పుడే తగ్గుముఖం పడుతోందనుకుంటోన్న నేపథ్యంలో మళ్ళీ కరోనా విజృంభిస్తోంది. పలు దేశాల్లో కరోనా కల్లోలం సృష్టిస్తోంది. బ్రిటన్,జర్మనీ,ఆస్ట్రియా,రష్యాలాంటి దేశాల్లో కరోనా బారిన పటి పలువురు మరణిస్తున్నారు. ఆయా దేశాల్లో రోజుకు సగటు 30 వేల కన్నా ఎక్కువ కరోనా కేసులు నమోదవుతున్నాయి. మరణాలు కూడా ఈ స్థాయిలోనే ఉంటున్నాయి. ఇండియాలో థర్డ్ వేవ్ రానుందని హెచ్చరికలు జారీ చేశారు వైద్యనిపుణులు. కాగా యూరప్ లో నాలుగో వేవ్ ప్రారంభమైనట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.

కరోనా తీవ్రత కారణంగా పలు దేశాలు మళ్లీ లాక్ డౌన్ ఆలోచనల్లోకి వెళుతున్నాయి. తాజాగా ఆస్ట్రియా దేశంలో కరోనా తీవ్రత కారణంగా లాక్ డౌన్ విధించింది.

నేటి నుంచి పది రోజుల పాటు లాక్ డౌన్ విధిస్తున్నట్లు ఆ దేశ ప్రభుత్వం తెలిపింది. వైరస్? ఉద్ధృతి ఇలాగే కొనసాగితే మరో పది రోజులు లాక్?డౌన్? పొడిగించే అవకాశం ఉందని స్పష్టం చేసింది. అత్యవసర పరిస్థితుల్లో మినహా పౌరులు ఎవరూ బయటకు రాకుండా ఆంక్షలు విధించింది. కరోనా నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలను విధిస్తామని ప్రభుత్వం హెచ్చరించింది.

లాక్ డౌన్ విషయంలో ఆస్ట్రియా ఛాన్సలర్? అలెగ్జాండర్ షాలెన్?బర్గ్ క్షమాపణలు చెప్పారు. టీకాలు తీసుకున్నవారు ప్రస్తుతం లాక్ డౌన్ వల్ల ఇబ్బందులు పడుతుండటంతో క్షమాపణలు చెప్పారు. ప్రజల ఆరోగ్యం, రక్షణ కోసమే లాక్ డౌన్ విధించినట్లు షాలెన్ బర్గ్ తెలిపారు.ఇప్పుడు యూరప్ లో కూడా కరోనా కేసులు పెరుగుతుండటంతో అక్కడ కూడా లాక్ డౌన్ ని విధించే దిశగా యోచిస్తోంది ప్రభుత్వం. ఇటువంటి క్లిష్టసమయంలో లాక్ డౌన్ ఒక్కటే పరిష్కారమని తేల్చి చెబుతున్నాయి ప్రభుత్వాలు.

మరింత మెరుగైన బిల్లు తెస్తాం..మంత్రి పేర్ని నాని..

అమరావతి, నవంబర్ 22:ఏపీ రాజధానిపై సీఎం జగన్ కీలక ప్రకటన చేశారు. మూడు రాజధానులపై మరింత మెరుగైన బిల్లు తెస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి పేర్నినాని మాట్లాడారు? ఇది రోల్ బ్యాక్ కాదని అన్నారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రజాభిప్రాయసేకరణ తర్వాతే కొత్తబిల్లు అని చెప్పారు.

హల్దియా డాక్ కాంప్లెక్స్‌లో వివిధ ప్రాజెక్టులను ప్రారంభించిన శ్రీ శంతను ఠాకూర్

న్యూఢిల్లీ, నవంబర్ 22:కోల్‌కతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్ట్‌లోని ఉన్న హల్దియా డాక్ కాంప్లెక్స్‌లో కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖ సహాయ మంత్రి శ్రీ శంతను ఠాకూరి వివిధ ప్రాజెక్టులను ప్రారంభించారు. మంత్రి ప్రారంభించిన వాటిలో ఎ) మెరుగైన తుఫాను నీటిని బయటకు పంపడం ఉ రోడ్ల విస్తరణ బి) 41000 చ.మీ. ప్రాంతాన్ని కార్గో హ్యాండ్లింగ్ ప్రాంతం చేర్చడం ఇ) పోర్ట్ గెస్ట్ హౌస్‌ను ఆధునీకరించడం ఉ ల్యాండ్‌స్కేపింగ్ చేయడం ట) పోర్ట్ హాస్పిటల్‌లో కొత్త ఐసీయు ఉ ఎమర్జెన్సీ వార్డ్ ఏర్పాటు వంటి వివిధ పనులు ఉన్నాయి. ఈ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి వెంట ఎంపీ శ్రీ దిబ్యేందు అధికారి, స్థానిక శాసన సభ్యుడు శ్రీమతి తపశి మండల్, పోర్టు చైర్మన్ శ్రీ వినీత్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీ ఠాకూర్ మాట్లాడుతూ మన వేగానికి మరే దేశం సాటి చేయలేనంత వేగంగా భారత జలమార్గ వ్యవస్థలు విస్తరిస్తున్నామన్నారు. ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ ప్రధానమంత్రి అభివృద్ధి దార్శనికతను అమలుకు కట్టుబడి ఉందని తెలిపారు. ఈ రోజు హల్దియా డాక్ సందర్శన ప్రధానమంత్రి అందరి అభివృద్ధి దార్శనికతలో భాగంగా ఒక ముందడుగని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ
ధర్మకేతనం సాహిత్య కళాపీఠం
(రి.నెం.663/2017)
సంయుక్త నిర్వహణలో
కవి ఎన్వీ రఘువీర్ ప్రతాప్ రచించిన "గజల్ జోత్స్న" పుస్తకావిష్కరణ
మరియు అవార్డుల ప్రధానోత్సవ సభ
తేది : 29-11-2021 సోమవారం, సా॥ 6.00 గం.లకు, వేదిక : రవీంద్రభారతి సెమినార్ హాల్, హైదరాబాద్.
బ్రహ్మశ్రీ నారాయణదాసు శ్రీరామాచార్యులు స్మారక సాహితీ పురస్కారం - 2020
స్వీకర్త : విద్వత్కవి సాహితీ సుధానిధి డా॥ తిరుమల శ్రీనివాసాచార్య గార

వేర్ హౌసింగ్ రిజిస్ట్రేషన్ ప్రాధాన్యత, ఎఫ్.పి.ఒలు పిఎసిసిఎస్‌లకు ఇ- ఎన్ డబ్ల్యుఆర్ ప్రయోజనాలు అనే అంశంపై వెబినార్

న్యూఢిల్లీ, నవంబర్ 22:డిపార్టమెంట్ ఆఫ్ ఫుడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ (డిఎఫ్‌పిడి) ఆజాదికా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వేర్ హౌసింగ్ డవలప్‌మెంట్, రెగ్యులేటరీ అథారిటీ (డబ్లు డి ఆర్ ఎ) ఈరోజు వెబినార్ ను నిర్వహించింది. ఈ సంస్థ రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్.పి.ఒలు) , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్) నాబార్డ్, ఎస్ ఎఫ్ ఎ సిల ప్రతినిధులతో ఈ వెబినార్ నిర్వహించింది.

ఈ వెబినార్‌లో వివిధ రాష్ట్రాలనుంచి 120 మంది పాల్గొన్నారు..

వివిధ రాష్ట్రాలనుంచి వెబినార్ లో పాల్గొన్న పిఎసిఎస్, ఎఫ్ పి ఒ లను ఉద్దేశించి ఛైర్ పర్సన్ హర్ ప్రీత్ సింగ్ మాట్లాడారు. ఫామ్ గేట్ వద్ద వేర్ హౌసింగ్ సదుపాయాలు కల్పించడంలో పిఎసిఎస్, ఎఫ్‌పిఒలకు గల సహజ ప్రయోజనాల ప్రాధాన్యత గురించి ఆయన వివరించారు. పిఎసిఎస్, ఎఫ్‌పిఒల సమష్టిసేవలకు సంబంధించిన బిజినెస్ నమూనాను ఆయన వివరించారు. సార్టింగ్, గ్రేడింగ్, ఆర్థిక సంస్థల ద్వారా తనఖా ఫైనాన్స్ , అత్యుత్తమ ఫలితాల కోసం సమష్టితత్వంతో తగిన సమయంలో అమ్మకాలు, తద్వారా రైతుల రాబడి పెంపు వంటి వాటి గురించి ప్రస్తావించారు. పిఎసిఎస్, ఎఫ్‌పిఒలు తమకు వేర్‌హౌస్ లు లేనట్లయితే తమ తమ ప్రాంతాలలో నిరుపయోగంగా ఉన్న వేర్‌హౌస్‌లను అద్దెకుతీసుకోవచ్చు. రైతులకు ప్రయోజనాలు కల్పించడానికి వాటిని డబ్ల్యుడిఆర్ ఎ ప్రమాణాల స్థాయికి పెంచవచ్చు.

డబ్ల్యుడిఆర్ ఎ వద్ద రిజిస్ట్రేషన్ కు సంబంధించిన ప్రక్రియ, రాయితీలు, ఎలక్ట్రానిక్ నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ (ఈ- ఎన్ డబ్ల్యు ఆర్) ప్రక్రియ ప్రయోజనాలను పిఎసిఎస్, ఎఫ్‌పి ఒ ల గురించి సవివరమైన ప్రెజెంటేషన్‌ను డబ్ల్యుడిఆర్ ఎ ఇచ్చింది. ఎఫ్‌పిఒలు పిఎసిఎస్, ఎస్‌హెచ్‌జిలకు ఫీజును చెప్పుకోదగిన స్థాయిలో 500 రూపాయలకు తగ్గించిన విషయం ప్రస్తావించారు. సంప్రదాయ వేర్ హౌస్‌లకు 5 వేల రూపాయల నుంచి 30 వేల రూపాయల వరకు ఉండేది. ఇతర చార్జీలను కూడా వీరికి తగ్గించారు.

వేర్ హౌసింగ్ రంగం అభివృద్ధి, ఈ- ఎన్ డబ్ల్యుఆర్ కు సంబంధించిన ప్రయోజనాల విషయమై లఘు చిత్రాన్ని ప్రారంభించారు. మెస్సర్స్ ఎన్.ఇ.ఆర్.ఎల్ , రిపాజిటరీ ఎకో సిస్టమ్ పై ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.

పిఎసిఎస్, ఎఫ్.పి.ఒలను ప్రమోట్ చేసేందుకు గల వివిధ కేంద్రప్రభుత్వ పథకాలపై నాబార్డ్ కు చెందిన శ్రీ జితేంద్ర అలోరియా విస్తృత ప్రెజెంటేషన్ ఇచ్చారు. నాబార్డ్ వేర్ హౌస్ ల నిర్మాణానికి అందించే సహాయం, వివిధ సబ్సిడీలను ఆయన వివరించారు.

అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయంతో వస్తాం..మంత్రి బొత్స..

అమరావతి, నవంబర్ 22:అన్నిప్రాంతాల అభివృద్ధికోసమే మూడు రాజధానుల బిల్లు..శివరామకృష్ణన్ నివేదిక పరిగణనలోకి తీసుకునే గతంలో సీఎం నిర్ణయం తీసుకున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. న్యాయపరమైన చిక్కులు,ప్రజాభిప్రాయం తీసుకుని అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయంతో వస్తామని మంత్రి చెప్పారు. ఏపీకి మూడు రాజధానుల అంశంలో తమ వైఖరిలో మార్పు లేదని సీఎం జగన్ అసెంబ్లీ సాక్షిగా స్పష్టం చేశారు. సీఆర్డీయే రద్దు ఉపసంహరణ బిల్లును ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సభలో ప్రవేశపెట్టిన అనంతరం ఈ అంశంపై చర్చ ప్రారంభమైంది.

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక కోసం నాలుగు నామినేషన్లు దాఖలు

మెదక్, నవంబర్ 22:: ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి తెలంగాణ శాసన మండలి సభ్యుని ఎన్నికకు సోమవారం నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి. గజ్వేల్ నియోజక వర్గానికి చెందిన ఒంటెరి యాదవ రెడ్డి టీఆర్ఎస్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేశారు.

అలాగే సంగారెడ్డి నియోజక వర్గానికి చెందిన బోయిని విజయలక్ష్మి, మెదక్ నియోజక వర్గానికి చెందిన ఐరేణి సత్యనారాయణ గౌడ్, గజ్వేల్ నియోజక వర్గానికి చెందిన సాయిబాబా చింతల స్వతంత్ర అభ్యర్థులుగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హరీష్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. నామినేషన్లు ప్రారంభమైన 16 నుంచి నేటి వరకు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి మొత్తం ఐదు మంది అభ్యర్థులునామినేషన్లు దాఖలు చేశారు.

దళిత మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహం : మంత్రి కొప్పుల

ధర్మారం/పెద్దపల్లి, నవంబర్ 22: దళిత మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా ప్రోత్సాహం అందిస్తామని ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం జిల్లాలోని ధర్మారం మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్ శిక్షణ పొందే ఎస్సీ మహిళలకు జరిగిన అవగాహన సదస్సుకు ఆయన హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ..ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా దళిత మహిళలకు ఉపాధి కల్పించడానికి అనేక మార్గాలున్నాయని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాలలో క్లస్టర్‌గా ఏర్పడి మహిళలు కుట్టు శిక్షణ పొందాలని మంత్రి సూచించారు.

శిక్షణ పొందే మహిళలకు ముందుగానే నాణ్యతగల కుట్టుమిషన్లు అందిస్తామని ఆయన వివరించారు. శిక్షణ పొందిన తర్వాత కూడా మహిళలకు ఉపాధి కల్పన చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చూస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

ఉద్ధవ్ ఠాక్రేకు వెన్నెముక సర్జరీ విజయవంతం

ముంబై, నవంబర్ 22: : మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేకు ఇటీవల హెచ్ఎన్ రిలయన్స్ హాస్పిటల్‌లో జరిగిన వెన్నెముక సర్జరీ అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సీఎంఓ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఠాక్రే ప్రస్తుతం ఆస్పత్రిలో ఫిజియోథెరపీ చేయించుకుంటున్నారని ఆయన కొద్దిరోజుల్లో డిశ్చార్జి అవుతారని వెల్లడించింది.

రిలయన్స్ హాస్పిటల్‌లో ఠాక్రేకు డాక్టర్ అజిత్ దేశాయ్, డాక్టర్ శేఖర్ భోజ్‌రాజ్‌లు విజయవంతంగా సర్జరీ నిర్వహించారు. వృత్తి రీత్యా డాక్టర్ అజిత్ దేశాయ్ కార్డియాలజిస్ట్ కాగా, డాక్టర్ భోజ్‌రాజ్ స్పైన్ సర్జన్‌లని సీఎంఓ పేర్కొంది.

డైరెక్టర్జనరల్స్ ఆఫ్ పోలీస్ /ఇన్ స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ సమావేశం-2021 కిహాజరైన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 22:గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2021 నవంబర్ 20వ, 21వ తేదీల లో లఖ్ నవూ లో ఏర్పాటైన 56వ డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ (డిజిస్ పి) మరియు ఇన్ స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ (ఐజి స్ పి) సమావేశాని కి హాజరయ్యారు. ఈ సమావేశాని కి రాష్ట్రాల/కేంద్రపాలిత ప్రాంతాల డిజి స్ పి/ఐజి స్ పి తో పాటు సిఎపిఎఫ్ ల/సిపిఒ ల కు చెందిన డిజి లు 62 మంది హాజరయ్యారు. అదనం గా, వేరు వేరు హోదా లకు చెందిన 400 మంది కి పైగా అధికారులు దేశవ్యాప్తం గా ఐబి కార్యాలయాల నుంచి వర్చువల్ పద్ధతి లో ఈ సమావేశం లో పాలుపంచుకొన్నారు.

సమావేశం లో జరిగిన చర్చల లో ప్రధాన మంత్రి పాల్గొని విలువైన సూచనల ను, సలహాల ను ఇచ్చారు. సమావేశాని కి పూర్వం, దేశ భద్రత తాలూకు కీలకమైన అంశాల పై చర్చలు జరపడం కోసం డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ తో వివిధ కీలక బృందాల ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా కీలక అంశాల లో జైలు సంబంధి సంస్కరణలు, ఉగ్రవాదం, వామపక్ష తీవ్రవాదం, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల అక్రమ తరలింపు, ఎన్ జిఒ స్ కు విదేశాల నుంచి అందుతున్న ఆర్థిక సాయం, డ్రోన్ సంబంధి అంశాలు, సరిహద్దు ప్రాంతాల లోని పల్లెల అభివృద్ధి వగైరా అంశాలు ఉన్నాయి.

ప్రధాన మంత్రి ఈ రోజు న మధ్యాహ్నం నాటి సమావేశం లో ముగింపు సదస్సు ను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పోలీసుల కు సంబంధించిన అన్ని సంఘటనల విశ్లేషణ మరియు కేస్ స్టడీల ను రూపొందించడం వల్ల నేర్చుకోవడాని కి సంబంధించిన ప్రక్రియ ను సంస్థాగతీకరించవచ్చంటూ నొక్కిచెప్పారు. సమావేశాన్ని హైబ్రిడ్ ఫార్మేట్ లో నిర్వహించడాన్ని ఆయన కొనియాడుతూ, దీని వల్ల వేరు వేరు హోదాల అధికారుల మధ్య సమాచారం ఎలాంటి అడ్డంకులు లేకుండా వ్యాప్తి చెందేందుకు అవకాశం లభించిందన్నారు. దేశవ్యాప్తం గా రక్షకభట బలగాలకు ప్రయోజనకారి అయ్యే విధం గా ఇంటర్-ఆపరబుల్ టెక్నాలజీ లను అభివృద్ధి పరచాలంటూ ఆయన సలహా ను ఇచ్చారు. భావి కాలపు సాంకేతికతల ను క్షేత్ర స్థాయి లోని రక్షకభటుల కర్తవ్య నిర్వహణ సంబంధి అవసరాల ను దృష్టి లో పెట్టుకొని ఆచరణ లోకి తీసుకు రావడం కోసం ఒక ఉన్నతాధికారాలు కలిగినటువంటి పోలీస్ టెక్నాలజీ మిషన్ ను హోం శాఖ కేంద్ర మంత్రి నాయకత్వం లో ఏర్పాటు చేయాలంటూ ప్రధాన మంత్రి పిలుపు ను ఇచ్చారు. సాధారణ ప్రజానీకం యొక్క జీవన యానం లో సాంకేతిక విజ్ఞానం ప్రముఖ పాత్ర ను పోషించడాన్ని గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ ఈ సందర్భం లో ఉదాహరణలు గా యుపిఐ, జిఇఎమ్, ఇంకా కోవిన్ లను ప్రస్తావించారు. సామాన్య ప్రజల పట్ల పోలీసుల వైఖరి లో సకారాత్మకమైన మార్పు రావడాన్ని, మరీ ముఖ్యం గా కోవిడ్ తరువాతి కాలం లో పరివర్తన చోటు చేసుకోవడాన్ని ఆయన ప్రశంసించారు. డ్రోన్ సంబంధి సాంకేతిక విజ్ఞానాన్ని ప్రజల మేలు కై వినియోగించాలి అని కూడా ఆయన సూచించారు. 2014వ సంవత్సరం లో పరిచయం చేసిన ఎస్ఎమ్ఎఆర్ టి పోలీసింగ్ భావన పై ఎప్పటికప్పుడు సమీక్ష ను నిర్వహిస్తూ ఉండాలని, అందులో తరచు కొత్త కొత్త మార్పుల ను ప్రవేశపెట్టడం కోసం ఒక మార్గసూచీ ని అభివృద్ధిపరచాలని, మరి ఆ విధమైన మార్గసూచీ ని రక్షకభట బలగాల లో ఆచరణ లోకి తీసుకు రావాలని ఆయన స్పష్టం చేశారు. పోలీసు విభాగానికి రోజువారీ ఎదురవుతున్న సవాళ్ళ లో కొన్నిటి ని పరిష్కరించడం కోసం హ్యాకథన్ మాధ్యమం ద్వారా సాంకేతిక పరమైన పరిష్కార మార్గాల ను వెదకడం కోసం ఉన్నత సాంకేతిక విద్య ను ఆర్జించిన యువత ను ఈ ప్రక్రియ లో భాగస్తుల ను చేయవలసింది గా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఐబి సిబ్బంది లో విశిష్ట సేవలు అందించిన వారి కి రాష్ట్రపతి పోలీస్ పతకాన్ని ప్రధాన మంత్రి ప్రదానం చేశారు. మొట్టమొదటి సారిగా ప్రధాన మంత్రి ఆదేశాల కు అనుగుణం గా విభిన్న రాష్ట్రాల ఐపిఎస్ అధికారులు సమకాలీన భద్రత అంశాల పై వారి వారి వ్యాసాల ను సమర్పించారు. ఈ వ్యాసాల తో సమావేశానికి గల ప్రాముఖ్యం మరింత గా పెరిగిపోయింది.అంతక్రితం, 2021 నవంబర్ 19వ తేదీ న సమావేశాన్ని మాన్య హోం శాఖ కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఆయన దేశం లోని మూడు ఉత్తమమైన పోలీసు ఠాణాల కు ట్రాఫీల ను ప్రదానం చేసి సత్కరించారు. సమావేశం లో నిర్వహించి అన్ని చర్చల లోను మాన్య హోం శాఖ కేంద్ర మంత్రి పాలుపంచుకొని తన బహు మూల్యమైన సలహాల ను, మార్గదర్శకత్వాన్ని అందించారు.

బాలల హక్కులపై జాతీయ వర్క్-షాప్ ను ప్రారంభించిన - కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ

న్యూఢిల్లీ, నవంబర్ 22:పౌరులుగా మనం, ఒక దేశం గా మనం, మన పిల్లలందరికీ న్యాయం చేయగలిగితే, ప్రజాస్వామ్యానికి అదే అత్యుత్తమ పరీక్ష అని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి స్మృతి జుబిన్ ఇరానీ పేర్కొన్నారు. "ఆజాదీ-కా-అమృత్-మహోత్సవ్" లో భాగంగా బాలల హక్కుల రక్షణ కోసం జాతీయ కమిషన్ (ఎన్.సి.పి.సి.ఆర్), బాలల హక్కులపై ఈ రోజు ఇక్కడ నిర్వహించిన, జాతీయ వర్క్-షాప్ నుద్దేశించి శ్రీమతి ఇరానీ ప్రసంగించారు. తన పిల్లలను ఎలా కాపాడుకుంటుందనే విషయంపైనే ప్రజాస్వామ్యానికి నిజమైన గుర్తింపు వస్తుందని పేర్కొంటూ, బాలల రక్షణ సమస్యల నివారణ అంశాల ప్రాధాన్యత గురించి ఆమె వివరించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, బాలల హక్కుల పట్ల సమాజంలో స్పృహ పెంపొందించడం అవసరమనీ, తద్వారా పిల్లల రక్షణ, పునరావాసం కోసం సమాజం ముందుకు రావాలని, పిలుపునిచ్చారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం, బాల నేరస్థులకు న్యాయం (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టాలకు పార్లమెంటు సవరణలతో సహా, బాలల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అనేక చర్యలు చేపట్టిందని, ఆమె తెలియజేశారు.

ఏది ఏమైనప్పటికీ, సమాజం నిరంతరం మారుతూనే ఉంటుంది, పరిపాలనా అవసరాలు చైతన్యవంతంగా ఉంటాయి, కాబట్టి మనం కాలానుగుణంగా అభివృద్ధి చెందడంతో పాటు ఎదురౌతున్న సవాళ్లకు తగిన పరిష్కారాలతో సిద్ధంగా ఉండటం మన బాధ్యత అని కూడా, కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

ఈ వేధింపులు అనేవి నిరుపేద కుటుంబాలకే పరిమితమనీ, వేధింపులకు గురైన పిల్లలు పేదరికానికే పరిమితమవుతున్నారనే భావన చాలా మందిలో ఉందని, అయితే, వాస్తవానికి ఈ వేధింపులు అనేవి సంపన్న కుటుంబాలలో కూడా చాలా స్పష్టంగా ఉన్నాయని, కేంద్ర మంత్రి చెప్పారు. పేదరికం నుండి ఎదురయ్యే సవాళ్లను వారు పరిశీలిస్తున్నప్పుడు, వారు సంపన్న కుటుంబాలలో ఎదురయ్యే వేధింపులను కూడా గమనించాలని, వర్క్-షాప్ లో పాల్గొన్న వారిని ఆమె కోరారు. శక్తివంతమైన సంస్థలు, పిల్లల సంరక్షణ సంస్థల్లో కూడా ఈ విధమైన సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో, మనం నిర్వాహకులుగా కాకుండా పౌరులుగా వీటి పరిష్కారానికి తగిన మార్గాలను అన్వేషించాలని, ఆమె సూచించారు.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైన సందర్భంగా నిర్వహించిన వర్క్-షాప్‌లో పాల్గొన్న వారిని ఉద్దేశించి కేంద్ర మంత్రి మాట్లాడుతూ, "మీ భుజాలపై మన భవిష్యత్ తరాలకు స్వేచ్ఛ ఉంది, తద్వారా వారు భయం లేకుండా ఎదగవచ్చు. తద్వారా న్యాయం కోరితే న్యాయం జరుగుతుందనే విశ్వాసంతో వారు పెరుగుతారు.

పిల్లల రక్షణ విషయంలో మీరు ఈ రోజు చేసే కృషి, భవిష్యత్ తరానికి భరోసాగా ఉంటుందనే నమ్మకంతో వారు పెరుగుతారు''. అని వివరించారు. వేధింపులు అంటే ఏమిటి? వేధింపులపై ఎలా ఫిర్యాదు చేయాలి? అనే విషయాల పై పిల్లలకు అవగాహన కల్పించాలని కూడా కేంద్ర మంత్రి నొక్కి చెప్పారు.

స్వతంత్ర భారతదేశ 75 సంవత్సరాల వేడుకల్లో భాగంగా, కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, 2021 నవంబర్, 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మహిళలు, పిల్లల సమగ్ర అభివృద్ధి వంటి వివిధ కార్యకలాపాలు, కార్యక్రమాలను నిర్వహించింది. బాలల ఆలోచనలు, హక్కులు, పోషకాహారం అనే ఇతివృత్తంతో దేశవ్యాప్తంగా నిర్వహించబడిన ఈ కార్యకలాపాలలో శిశు సంరక్షణ సంస్థలు (సి.సి.ఐ. లు) మరియు ప్రత్యేక దత్తత ఏజెన్సీ లు, దత్తత అవగాహన కార్యక్రమాలు, చట్టపరమైన అవగాహన, పిల్లలు, కౌమారుల ఆరోగ్యం, పిల్లల హక్కులు మొదలైన వాటిపై సెమినార్ లు / వెబినార్ లు జరిగాయి. బాలల హక్కుల గురించి అవగాహన కల్పించేందుకు, ఈ దిశగా సమాజం యొక్క సామూహిక ఆలోచన ప్రక్రియను ప్రేరేపించడానికి ఈ వారోత్సవాలను ఉపయోగించుకోవడం ఈ కార్యకలాపాల ముఖ్య లక్ష్యం.

గోవా చలన చిత్రోత్సవం లో ఇండియన్ పనోరమా విభాగాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, నవంబర్ 22:పెద్ద తెరపై భారతదేశం నలు మూలల నుండి సేకరించిన కథలను ఆవిష్కరించే వాగ్దానంతో, ఇండియన్ పనోరమా విభాగం గోవాలో జరుగుతున్న 52 వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం లో ఆదివారం ప్రారంభమైంది.

52వ ఐఎఫ్ ఎఫ్ ఐ ప్రారంభోత్సవాన్ని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శ్రీ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ కూడా పాల్గొన్నారు.

ఈ ఏడాది ఇండియన్ పనోరమా 2021 కేటగిరీ కింద ఐఎఫ్ ఎఫ్ ఐ అధికారికంగా ఎంపిక చేసిన 24 ఫీచర్ ,20 నాన్ ఫీచర్ చిత్రాలను ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రేక్షకులకు పరిచయం చేసింది.

హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శ్రీ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ కేంద్ర మంత్రితో కలిసి ప్రారంభ చిత్రాలయిన సెంఖోర్ (ఫీచర్) ,వేద్- ది విజనరీ (నాన్ ఫీచర్) చిత్రాల నిర్మాతలు, తారాగణం, సిబ్బందిని సత్కరించారు. వారికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్లను అందచేశారు.

చిత్ర నిర్మాతలను అభినందిస్తూ కేంద్ర మంత్రి మాట్లాడుతూ, "మీరందరూ దేశంలోని మారుమూల ప్రాంతాల నుండి కథలు తీసుకురావడానికి ప్రయత్నించి కష్టపడ్డారు. ఇప్పుడు, కథాంశమే ప్రధానం. మీరు సరైన కథాంశాన్ని సృష్టిస్తే, అది జాతీయ స్థాయి మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయికి వెళుతుంది. మనలో ప్రతిభ ఉంది మీ అందరి సాయంతో, మేం ఐఎఫ్ ఎఫ్ ఐని కొత్త శిఖరాలకు తీసుకు వెడతాం" అని అన్నారు.ఐఎఫ్ ఎఫ్ ఐని గోవా తీరాలకు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన దివంగత మనోహర్ పారికర్ ను కూడా ఆయన గుర్తు చేసుకున్నారు.

" చలన చిత్రోత్సవాలలో నటులు, దర్శకులు , నిర్మాతలకు మాత్రమే అవార్డులు ఇవ్వడం ఇంతకుముందు చూశాం. కానీ ఇప్పుడు మేము టెక్నీషియన్లను, ఒక సినిమా పూర్తి చేసే తెర వెనుక వ్యక్తులను కూడా గౌరవిస్తున్నాము" అని కూడా అనురాగ్ సింగ్ ఠాకూర్ అన్నారు. భారత్ కు వచ్చి సినిమాలు తీయాలని ఆయన అంతర్జాతీయ చిత్ర నిర్మాతలకు పిలుపు ఇచ్చారు.

"మనకు ప్రతిభ, సాంకేతికత, నైపుణ్యం కలిగిన మానవ వనరులున్నాయి. భారత్ కు వచ్చి సినిమా తీసుకునే వేదికను మనం ప్రపంచానికి అందించవచ్చు, తెరవెనుక కీలకమైన పాత్ర పోషించే వ్యక్తులను గౌరవించడం చాలా ముఖ్యం" అని కేంద్ర మంత్రి అన్నారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శ్రీ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ మాట్లాడుతూ, "నేను సినీ విమర్శకుడిని కాదు లేదా సినిమాలను అభిమానించే అంచరుడినీ కాదు. ఫిల్మ్ యొక్క తీవ్ర అనుచరుడిని కాదు, కానీ నేను ఎల్లప్పుడూ ఇండియన్ పనోరమాను చూస్తాను. మన సినిమాలు మన సమాజాన్ని ఎలా ప్రతిబింబిస్తాయో చూస్తాను. . భారతీయ సినిమాలు మన సమాజం యొక్క ఆకాంక్షలు, అవసరాలు , సమస్యలతో పోరాటాలను వాస్తవంగా ప్రతిబింబిస్తాయని నేను గర్వంగా చెప్పగను" అని అన్నారు.

ఇండియన్ పనోరమా విభాగంలో ప్రదర్శించబడిన ఫీచర్ ఫిల్మ్ కేటగిరీ ప్రారంభ చిత్రం సెంఖోర్, ఇండియన్ పనోరమా విభాగంలో ప్రదర్శించబడుతున్న మొట్టమొదటి దిమాసా భాషా చిత్రం.

ఈ చిత్రానికి గౌరవం గుర్తింపు ఇచ్చినందుకు ఈ చిత్ర దర్శకుడు ఐమీ బారువా ఐఎఫ్ఎఫ్ఐ కి కృతజ్ఞతలు తెలిపారు. సెంఖోర్ చిత్రం సామాజిక ఆంక్షలను తెలియ చేస్తుందని, వ్యవహరిస్తుందని, ఈ చిత్రం ద్వారా అస్సాంలోని దిమాసా కమ్యూనిటీ ఎదుర్కొంటున్న సమస్యలను ముందుకు తీసుకురావడానికి ప్రయత్నించానని ఆమె తెలిపారు.

నాన్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో ప్రారంభ చిత్రం వేద్- ది విజనరీ డైరెక్టర్ రాజీవ్ ప్రకాష్ మాట్లాడుతూ, ఇది సినిమా నిర్మాణ రంగంలో తన తండ్రి నిలదొక్కుకున్న తీరు, ధైర్యానికి సంబంధించిన కథ అని, సినిమా చరిత్రలో నిక్షిప్తమై ఉండే ఆయన ప్రయత్నాలను ఈ చిత్రం చూపిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఫీచర్ మరియు నాన్ ఫీచర్ చిత్రాల జ్యూరీ సభ్యులను కూడా పార్టిసిపేషన్ సర్టిఫికేట్లతో సత్కరించారు.

ఇండియన్ పనోరమా అనేది ఐఎఫ్ఎఫ్ఐ ప్రధాన (ఫ్లాగ్ షిప్) భాగం, దీని కింద సమకాలీన భారతీయ చిత్రాలలో ఉత్తమమైన వాటిని చిత్ర కళ ప్రాచుర్యం కోసం ఎంపిక చేస్తారు. భారతీయ సినిమాలు ,భారతదేశ సుసంపన్న్ సంస్కృతి ,సినిమా కళను ప్రోత్సహించడానికి ఐఎఫ్ఎఫ్ఐ లో భాగంగా 1978 లో దీనిని ప్రవేశపెట్టారు.

ఇండియన్ పనోరమాలో ప్రారంభ చిత్రాల గురించి:

సెంఖోర్

సెంఖోర్ లో దిరో సంసా వర్గానికి చెందినవాడు. దిరో చనిపోయినప్పుడు, అసిస్టెంట్ మిడ్ వైఫ్ గా పనిచేసిన అతని భార్య వారి ముగ్గురు పిల్లలనూ చూసుకుంటుంది. ఆమె తన ఏకైక కుమార్తె మురిని కేవలం పదకొండు సంవత్సరాల వయస్సులో దినార్ తో వివాహం చేస్తుంది. దురదృష్టవశాత్తు, మురి ఒక ఆడపిల్లకు జన్మనిచ్చిన తరువాత మరణిస్తుంది. సెంఖోర్ ఆచారం ప్రకారం, బిడ్డ పుట్టినప్పుడు ఒక మహిళ మరణిస్తే, శిశువు ను తల్లితో పాటు సజీవంగా ఖననం చేస్తారు. కానీ దిరో భార్య మురి శిశువును రక్షిస్తుంది, ఇది సెంఖోర్ లో కొత్త ఉదయాన్ని సూచిస్తుంది.

వేద్... ది విజనరీ

ఈ చిత్రం చిత్ర నిర్మాత వేద్ పర్మాష్ కథను ,1939-1975 సమయంలో న్యూస్ రీల్ చిత్రీకరణ ప్రపంచాన్ని జయించే అతని ప్రయాణాన్ని చెబుతుంది. 1949లో బ్రిటిష్ అకాడమీ అవార్డులకు నామినేట్ అయిన 1948 జనవరిలో మహాత్మా గాంధీ అంత్యక్రియల కు సంబంధించిన వార్తా కవరేజ్ ఆయన అసాధారణ రచనలలో చేర్చబడింది; భారతదేశం స్వతంత్రం పొందినప్పుడు అధికార మార్పు; భారతదేశ విభజన తరువాత జరిగిన విషాదం మొదలైనవి. భారతదేశ విజువల్స్ మరియు దాని గందరగోళ ఫార్మెటివ్ సంవత్సరాల్లో అధిక భాగం అతని కృషి, సౌందర్యానికి బహుమతి.

అసదుద్దీన్, బీజేపీది మేనమామ-మేనల్లుడి బంధం : రాకేశ్ టికాయిత్

లక్నో, నవంబర్ 22:: ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ తికాయిత్ సోమవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. అసదుద్దీన్, బీజేపీ పార్టీ మామా-మేనల్లుడి బంధమని విమర్శించారు. పౌరసత్వ (సవరణ) చట్టం -2019, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సీ) రద్దుపై ఒవైసీ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ రాకేశ్ తికాయిత్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఒవైసీ తనకు ఏది కావాలన్నా బీజేపీని నేరుగా అడుగవచ్చు. దీని గురించి ఆయన టీవీలో మాట్లాడకూడదు. ఆయన నేరుగా అడగొచ్చు' అన్నారు. ఆదివారం ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలో జరిగిన బహిరంగ సభలో ఒవైసీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఏఏ, ఎన్ఆర్‌సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండు చట్టాలను రద్దు చేయకపోతే నిరసన కారులు వీధులను షాహీన్‌బాగ్‌గా మారుస్తారని హెచ్చరించారు. సీఏఏ రాజ్యాంగానికి విరుద్ధమని, బీజేపీ ప్రభుత్వం రెండు చట్టాలను రద్దు చేయాలన్నారు. సీఏఏకు వ్యతిరేకంగా పందలాది మంది ఢిల్లీలోని షాహీన్‌బాగ్‌లో నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. గతేడాది కొవిడ్-19 కారణంగా లాక్‌డౌన్ విధించిన అనంతరం ఢిల్లీ పోలీసులు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. ఇదిలా ఉండగా.. 403 అసెంబ్లీ స్థానాలున్న యూపీలో వంద స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఎంఐఎం చీఫ్ ప్రకటించారు. వచ్చే ఏడాది యూపీలో ఎన్నికలు జరుగనున్నాయి.

అప్ ఆఫర్.. 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలా రూ.1000

న్యూఢిల్లీ, నవంబర్ 22:మహిళా సాధికారతకు పెద్ద పీట వేశారు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్. పంజాబీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న ఆమ్ ఆద్మీ పార్టీ మహిళలకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. వచ్చే ఏడాది పంజాబ్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో

కరోనా సమయంలో వినూత్న పద్ధతిలో రైల్వేలు అందించిన సేవలు అభినందనీయం - ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, నవంబర్ 22:కరోనా మహమ్మారి సమయంలో ప్రజాజీవనం ఇబ్బందులకు గురికావొద్దనే లక్ష్యంతో భారతీయ రైల్వేల ద్వారా జరిగిన కృషి అభినందనీయమని గౌరవ భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. వినూత్న పద్ధతులతో ప్రజలకు నిత్యావసర వస్తువులు మొదలుకుని ఇతర అవసరాలను తీర్చే దిశగా రైల్వేలు ఎంతగానో కృషిచేశాయన్నారు.

రైలు బోగీలను కరోనా బాధితుల కోసం ప్రత్యేక గదులుగా, శ్రామిక్ స్పెషల్ రైళ్ల ద్వారా కార్మికులను వారి వారి ప్రాంతాలను చేరవేయడం, 'ఆక్సీజన్ ఎక్స్ ప్రెస్' పేరుతో ప్రాణవాయువు కొరత ఉన్న సమయంలో దేశవ్యాప్తంగా నలుమూలలకు ప్రాణవాయువును చేరవేయడంలో చేసిన కృషిని ప్రతి భారతీయుడూ ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు.

పీపీఈ కిట్లు, మాస్కులు, శానిటైజర్లు, ఇతర వైద్య పరికరాలను సొంతగా ఉత్పత్తి చేయడంలోనూ రైల్వేలు చొరవతీసుకున్న విషయాన్ని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. రైల్వేలు తీసుకున్న ఈ చొరవ కారణంగానే కరోనా సమయంలోనూ అన్ని నిత్యావసర వస్తువులు సరైన సమయంలో ప్రజలకు అందాయన్నారు. అందుకే రైల్వేలు ప్రజా జీవనాడిగా నిలిచాయని ఉపరాష్ట్రపతి అన్నారు.సోమవారం విశాఖపట్టణం రైల్వేస్టేషన్లో ఆధునీకరించిన 'విశాఖపట్టణం-కిరండూల్ ప్యాసింజర్ రైలు'ను ఉపరాష్ట్రపతి జెండా ఊపి ప్రారంభించారు. అధునాతన కోచ్ లు, ఎల్‌హెచ్‌బీ సాంకేతికతతో ఈ రైలును ఆధునీకరించారు.

ఈ సందర్భంగా విశాఖపట్టణంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ఉపరాష్ట్రపతి, 'విశాఖపట్టణం-అరకు' మధ్య ఆధునీకరించిన కోచ్ లతో రైళ్లను నడిపే ప్రక్రియను వేగవంతం చేయాలన్న తన సూచనను స్వీకరించిన రైల్వేశాఖ మంత్రి శ్రీ అశ్విన్ వైష్ణవ్ కు అభినందనలు తెలిపారు.

అద్భుతమైన ప్రాకృతిక సౌందర్యానికి, మలుపులతో ఆహ్లాదాన్ని కలిగించే తూర్పుకనుమల్లో పర్యాటక రంగానికి విస్తృతమైన అవకాశాలున్నాయని.. వీటిని సద్వినియోగపరుచుకుంటూ ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పారదృశకంగా కనిపించే విస్టాడోమ్ కోచ్ ల్లో కూర్చున్న ప్రయాణీకులు ప్రాకృతిక సౌందర్యాన్ని చూస్తూ మరువలేని అనుభూతిని పొందుతారని తద్వారా పర్యాటకం మరింత వృద్ధి చెందుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస్, విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ, ఈస్ట్ కోస్ట్ రైల్వే జి.ఎం. అర్చన జోషి (అదనపు బాధ్యతలు), వాల్తేర్ డివిజన్ రైల్వే మేనేజర్ శ్రీ అనూప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూడు రాజధానుల బిల్లు వెనక్కి.. సీఎం జగన్ కీలక ప్రకటన

అమరావతి, నవంబర్ 22: ఆంధ్రప్రదేశ్ రాజధానిపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. శాసనసభలో కీలక ప్రకటన చేశారు. మూడు రాజధానుల బిల్లును వెనక్కి తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. పూర్తి సమగ్రమైన, మెరుగైన బిల్లుతో మళ్లీ సభ ముందుకు వస్తామన్నారు. విస్తృత, విశాల ప్రజాప్రయోజనాలను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నాం. విస్తృత, విశాల ప్రజాప్రయోజనాలను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నాం అని జగన్ స్పష్టం చేశారు.

శాసనసభలో సీఎం జగన్ ప్రకటన.. రాజధానుల వికేంద్రీకరణ బిల్లు ఆమోదం పొందిన వెంటనే మూడు ప్రాంతాలకు న్యాయం చేసేలా, మూడు రాజధానుల ప్రక్రియ ప్రారంభమై ఉంటే ఈరోజు దాన్నుంచి మంచి ఫలితాలు ఈపాటికే అందుబాటులోకి వచ్చి ఉండేవి. నాటి శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తితో వెనుకబడ్డ ఉత్తరాంధ్ర సహా అన్ని ప్రాంతాలు కూడా సమాన అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో వికేంద్రీకరణ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో ఒకచోటే పూర్తిగా కేంద్రీకరణ అయిన పరిస్థితుల మధ్య ప్రజలు వ్యతిరేకించడమనేది? 2019 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా ప్రస్ఫుటంగా వ్యక్తమైంది. మరోసారి హైదరాబాద్ లాంటి సూపర్ క్యాపిటల్ మోడల్ వద్దే వద్దని అటువంటి చారిత్రక తప్పిదాన్ని ప్రభుత్వం పాల్పడరాదని ప్రజలు తీర్పులో స్పష్టం చేశారు. కాబట్టి వికేంద్రీకరణ సరైన విధానమన్నది బలంగా నమ్మి అడుగులు ముందుకు వేశాం. అన్ని ప్రాంతాలు కులాలు, మతాలు.. వీరిందరి ఆశలు, ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని, మన ప్రభుత్వాన్ని రెండున్నర సంవత్సరాలు మనసారరా దీవిస్తూ వచ్చారు. ప్రతి ఎన్నికలోనూ మన పార్టీని ఆశీర్వదించారు.

అయితే వికేంద్రీకరణకు సంబంధించి అనేక అపోహాలు, అనుమానాలు, కోర్టు కేసులు, న్యాయపరమైన వివాదాలు, దుష్ప్రచారాలను ఈ రెండేళ్ల కాలంలో ప్రచారం చేశారు. అందరికీ న్యాయం చేయాలన్న ప్రభుత్వ సదుద్దేశాన్ని పక్కనపెట్టి, కొందరికి అన్యాయం జరుగుతుందనే వాదనను ముందుకు తోశారు. అది అందరూ కళ్లతో చూశారు. వికేంద్రీకరణ అవసరాన్ని మూడు రాజధానులకు సంబంధించిన బిల్లులోని ప్రభుత్వ సదుద్దేశాన్ని వివులంగా వివరించేందుకు చట్టపరంగా, న్యాయపరంగా గానీ అన్ని సమాధానాలతో బిల్లులోనే పొందుపరించేందుకు, బిల్లులను మరింత మెరుగుపరిచేందుకు అన్ని ప్రాంతాలకు, అందరికీ విస్తృతంగా వివరించేందుకు ఇంకా ఏమైనా మార్పులు అవసరమైతే వాటిని కూడా పొందుపరించేందుకు ఇంతకు ముందు ప్రవేశపెట్టిన బిల్లును ప్రభుత్వం వెనక్కి తీసుకుని, ఇంతకు ముందు చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని మళ్లీ పూర్తి సమగ్రమైన మెరుగైన బిల్లుతో సభ ముందుకు వస్తుంది. విస్తృత, విశాల ప్రజాప్రయోజనాలను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నాం అని సీఎం జగన్ పేర్కొన్నారు.

ఆహ్వానం

పిళ్ళా కుమారస్వామి వ్యాససంపుటి

పుస్తకావిష్కరణ సభ

నిశిత

తేది: 12.12. 2021
ఆదివారం, ఉదయం 10 గంటలకు
వేదిక: ప్రెస్‌క్లబ్, అనంతపురం

సభాధ్యక్షులు
డా॥ యం. ప్రగతి
సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు, అనంతపురం

ముఖ్య అతిథి
డా॥ గేయానంద్
మాజీ ఎం.ఎల్.సి., జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు

గౌరవ అతిథి
డా॥ రాచపాళెం చంద్రశేఖర రెడ్డి
కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత

సమీక్షకులు
డా॥ ఎ.ఎ. నాగేంద్ర
ప్రముఖ కవి, అరసం
చంద్రశేఖర రావు (చం)
ప్రముఖ కవి, స్పందన
కొత్తపల్లి సురేష్
ప్రముఖ కవి, జిరసం
డా॥ నాగేశ్వరాచారి
సాహితీ విమర్శకుడు, విరసం

తొలిప్రతి స్వీకర్తలు
శ్రీమతి ఎద్దుల మహాలక్ష్మి దాత
శంకరనారాయణరాజు కవి
రియాజుద్దీన్ రచయిత

నిర్వహణ
సాహితీస్రవంతి
అనంతపురం

కేంద్రం ఆధ్వర్యంలో ఆల్ పార్టీ మీట్..మోడీ హాజరయ్యేనా..

న్యూఢిల్లీ, నవంబర్ 22:ఈ నెల 29నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అయితే ఈ సమావేశాలకి ఒక రోజు ముందు అంటే నవంబర్ 28న కేంద్రం ఆధ్వర్యంలో ఆల్ పార్టీ మీట్ ని ఏర్పాటు చేయనున్నారు. కాగా ఈ మీటింగ్ కి ప్రధాని మోడీ కూడా హాజరుకానున్నారని సమాచారం. మూడు వ్యవసాయ చట్టాల రద్దు బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టేందుకు బీజేపీ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

దీంతో ఆల్ పార్టీ మీట్ లో కూడా మూడు వ్యవసాయ చట్టాల రద్దు బిల్లు ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. ఈ పార్లమెంట్ సెషన్‌లో పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు- 2019 కూడా ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లు ముసాయిదా నివేదికను సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఆమోదించింది. వ్యక్తిగత డేటాకు సంబంధించిన వ్యక్తుల గోప్యతకు రక్షణ కల్పించడానికి ఈ బిల్లు ప్రయత్నిస్తుంది. మరో వైపు టీఆర్ఎస్ పార్టీ ధాన్యం కొనుగోలు అంశాన్ని, టీఎంసీ బీఎస్ఎఫ్ పరిధి పెంపు అంశంపై, కాంగ్రెస్ రైతు చట్టాల రద్దుతో , నూతన విద్యుత్ బిల్లులు, ఎంఎస్ పీ బిల్లుల కోసం, సీఏఏ ఎన్ ఆర్ సీ బిల్లులపై పార్లమెంట్లో పట్టుబట్టే అవకాశం ఉంది.

కపిలతీర్థంలో సజావుగా దర్శనాలు- అశోక్ కుమార్

తిరుపతి,నవంబర్ 22: తిరుపతి కపిలతీర్థంలో దర్శనాలు సజావుగా సాగుతున్నాయని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేవని టిటిడి పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ తెలియజేసారు. తిరుపతి కపిలతీర్థంలో ఇటీవల వర్షాలకు మండపంలోని మూడు స్థంబాలు దెబ్బతిన్న సంఘటనలో ప్రజలు కొంత అపోహాలు పడ్డారని, భక్తులకు ఎలాంటి అసౌకార్యలు కలగకుండా తమ పాలకవండలి చైర్మెన్ వై.వి.సుబ్బారెడ్డి ఎప్పటికప్పుడు తమకు, అధికారులకు సూచనలు ఇచ్చి కపిలతీర్థంలో దైవదర్శనాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

పాక్షికంగా దెబ్బతిన్న స్థంబాలను మార్చి మండపాన్ని పటిష్టం చేసే పనులు జరుగుతున్నాయన్నారు. దర్శనానికి వచ్చిన భక్తులతో ఆయన మాట్లాడి సౌకర్యాల్లో ఎలాంటి లోటుపాటులు లేవని తెలుసుకొని అధికారులను అభినందించారు. అనంతరం అక్కడికి వచ్చిన తిరుపతి జేఇఓ వీరబ్రహ్మంతో మాట్లాడుతూ? సమస్యల పరిష్కారానికి సిబ్బందికి తగు ఆదేశాలు జారీచేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. డిప్యూటీ ఈఓ సుబ్రమణ్యం, సుపర్డెంట్ భూపతి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాసనాయక్, ఆలయ సిబ్బంది హరిప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

ఢిల్లీలో రికార్డుస్థాయిలో డెంగ్యూ కేసులు.. 7,100పైగా నమోదు

న్యూఢిల్లీ, నవంబర్ 22:: దేశ రాజధాని ఢిల్లీని డెంగ్యూ వణికిస్తున్నది. రికార్డుస్థాయిలో కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే కేసుల సంఖ్య ఏడు వేలు దాటింది. ఈ ఏడాది ఆరంభం నుంచి నవంబర్ 20 వరకు మొత్తం 7,128 కేసులు నమోదైనట్లు ప్రభుత్వ గణాంకాల ద్వారా తెలుస్తున్నది. ఒక్క నవంబర్ నెలలోనే గత వారం వరకు రికార్డుస్థాయిలో 5,600 డెంగ్యూ కేసులు నమోదు కావడం అధికారులను కలవరపరుస్తున్నది.

కాగా, ఢిల్లీలో 2016లో 4,431, 2017లో 4,726, 2018లో 2,798, 2019లో 2,036, 2020లో 1,072 డెంగ్యూ కేసులు నమోదైనట్లు నివేదిక ద్వారా తెలుస్తున్నది. అయితే 2015లో డెంగ్యూ బారిన పడిన వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఆ ఏడాది అక్టోబర్‌లో కేసుల సంఖ్య 10,600 దాటింది. 1996 తర్వాత అదే అత్యంత ఘోరమైన డెంగ్యూ వ్యాప్తి.

ఆరబోసిన ధాన్యం కుప్పను ఢీ కొని వ్యక్తి మృతి

జిన్నారం, నవంబర్ 22 : రోడ్లపై ఆరబోస్తున్న ధాన్యంతో వాహనదారులు మృతి చెందుతున్నారు. జిన్నారం మండలం మాదారం గ్రామానికి చెందిన గడ్డమీది శంకర్ అనే వ్యక్తి ధాన్యం కుప్పను ఢీకొని తీవ్రగాయాలపాలై మృతి చెందాడు. బొల్లారం సీఐ ప్రశాంత్, మాదారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..మాదారం గ్రామానికి చెందిన గడ్డమీది శంకర్(29)అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో మాదారం నుంచి కొడకంచి వైపు బైక్‌పై వెళ్తున్నాడు.

మాదారం గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన అరపుగూడెం యాదయ్య అనే వ్యక్తి రోడ్డుపై ధాన్యం కుప్ప చేసి దానిపై నల్లటి ప్లాస్టిక్ కవర్‌ను కప్పాడు. కాగా, చీకట్లో ధాన్యం కుప్ప కనిపించక బైక్ ఢీకొనడంతో శంకర్ తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. మృతుడి అన్న రాజు ఫిర్యాదు మేరకు రోడ్డుపై ధాన్యం ఆరబోసిన యాదయ్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రశాంత్ తెలిపారు. మృతునికి భార్య, కూతురు ఉన్నారు.

ప్రజలను ఎవరైనా బెదిరిస్తే

కఠిన చర్యలు-జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల,నవంబర్ 22:(నేటినిజం ప్రతినిధి):. ప్రజలను ఎవరైనా బెదిరిస్తే చర్యలు సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ లో 11 ఫిర్యాదులు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఫిర్యాదులు పెండింగ్ పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఎస్ హెచ్ లను ఆదేశించినట్లు చెప్పారు. సివిల్ సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు సివిల్ తగాధల్లో ఏ అధికారి కూడా తలదూర్చకిడదని ఏ అధికారి ఐన సివిల్ తగాధల్లో ఇబ్బందికి గురిచేస్తే నేరు గా జిల్లా పోలీస్ కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చు అని జిల్లా ఎస్పీ చెప్పారు×

క్రమశిక్షణతో ఓటేద్దాం!

ప్రజా ప్రతినిధులకు చెన్నమనేని పిలుపు!
పార్టీ నిర్ణయాన్ని ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు

రాజన్న సిరిసిల్ల,నవంబర్ 22:(నేటి నిజం ప్రతినిధి): రానున్న స్థానిక సంస్థల ఎం.ఎల్.సి ఎన్నికల సందర్భంగా శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ సోమవారం వేములవాడలోని సంగీత నిలయంలో ఎం.పి.టి.సీలు, జెడ్.పి.టి.సీలు, కౌన్సిలర్లులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని వారికి దిశా నిర్దేశం చేశారు. పార్టీ నిర్ణయాన్ని ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని పార్టీ ఆదేశించిందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. రానున్న కాలంలో అధిక నిధులు మంజూరీ చేయించుకుని నియోజకాభివృద్ధికి అందరం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి చైర్మన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి , మాజీ మార్కుఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి , ఎం.పి.పిలు బూర వజ్రమ్మ, బైరగోని లావణ్య, గంగం స్వరూప, జవ్వాజి రేవతి, మార్కెట్ కమిటీ చైర్మన్లు గడ్డం హనుమాండ్లు, పొన్నాల శ్రీనివాస్ రావు, ఎం.పి.టి.సీలు, జెడ్.పిటి.సీలు హరి చరణ్, నాగం భూమయ్య, మీనయ్య, మ్యాకాల రవి, ఎం.పీ.టీ.సీలు, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ మానవ ధోరణితో వ్యవహరించాలి

అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి
గణపతి పూజతో ప్రారంభమైన శతచండీయాగం

రాజన్న సిరిసిల్ల,నవంబర్ 22:(నేటినిజం ప్రతినిధి): సమాజంలో ప్రతి ఒక్కరూ మానవ ధోరణితో వ్యవహరించి తోటి వారి పట్ల దయతో వివరించి వారిసుఖసంతోషాలు కోరేవిధంగా మెదలాలని అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్రెడ్డి అన్నారు.సోమవారం కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేదోక్తంగా ఏర్పాటు చేసినటువంటి శతచండీ మహోత్సవాన్ని గణపతి పూజతో మనంగా వేదబ్రాహ్మణుల , వేదమంత్రాల మధ్య ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనేడు ప్రతిఒక్కరు వారి కార్యకలాపాల్లో నిమగ్నం అవడంవలన ప్రేమఆప్యాయతలకు ఆస్కారం లేకుండా ఉంటున్నదని విచారం వ్యక్తం చేస్తూ ఎటువంటి ఆటంకాన్ని తొలగించడానికై మరియు సుఖంగా ఉండటానికై పూజా కార్యక్రమాలను వేదబ్రాహ్మణుల సలహాలు , సూచనలతో చేపట్టి లోకకళ్యాణార్థమై పాటుపడి ఉండాలని కోరారు .

విశ్వశ్రేయస్సుకై చండీమాత అనుగ్రహం యావజ్జగత్ వెదజల్లడానికై పవిత్రమైన కార్తీకమాసంలో వేదబ్రాహ్మణుల సూచన మేరకు కార్యక్రమాన్ని విఘ్నాలకు అధిపతి అయిన శ్రీ మహాగణపతి పూజను ఆచరించి ప్రారంభించడం జరిగినదని చెప్పారు . కార్యక్రమంలో భాగంగా నేడు గోశాల ప్రవేశం , యాగశాల ప్రవేశం , గోపూజ , గురువందనం మరియు మహాగణపతికి మహా అభిషేక కార్యక్రమాన్ని వివిధ రకాల విశేషంగా వివిధ రకాల ఫలాలు , పుష్పాలు మరియు సుగంధద్రవ్యాలతో నిర్వహించడం జరిగినదని చెప్పారు . ఈ కార్యక్రమం మరో రెండు రోజుల పాటు ఘనంగా వేదపారణయాల మధ్య విశేషంగా కొనసాగుతుందని మరియు ఇట్టి అవకాశాన్ని కరీంనగర్ ప్రజలు సద్వినియోగం చేసుకొని సకాలంలో విచ్చేసి అమ్మవారి యొక్క తీర్థప్రసాద గోష్ఠి లో పాల్గొని సపరివార సమాజ బాగు కోసమై ప్రార్థించాలని అభిలాషించారు

. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు , కళాశాలల ప్రిన్సిపాల్స్ , ఉపాధ్యాయులు , అధ్యాపకులు , తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

దారుణం : మహిళను గోడౌన్‌లోకి లాక్కెళ్లి వేధింపులు..ఆపై కత్తిపోట్లతో కడతేర్చాడు!

న్యూఢిల్లీ, నవంబర్ 22:దేశ రాజధానిలో దారుణ ఘటన వెలుగుచూసింది. ఓఖ్లా పారిశ్రామిక ప్రాంతంలో శనివారం విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న మహిళను తోటి ఉద్యోగి తీవ్ర వేధింపులకు గురిచేసి ఉసురుతీశాడు. చాంద్‌గా గుర్తించిన నిందితుడు మహిళను రోడ్డుపై నుంచి సమీప రైల్వే గోడౌన్‌లోకి తీసుకువెళ్లి కత్తెరతో కసితీరా పొడిచాడు. ఈ ఘటనకు సంబంధించి ఆదివారం నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బాధిత మహిళ నిందితుడితో పాటు ఒకే దుస్తుల ఫ్యాక్టరీలో పనిచేస్తుండేది.రోడ్డుపై మహిళను నిందితుడు వేధింపులకు గురిచేసి రైల్వే గోడౌన్‌కు గుంజుకెళ్లినా స్థానికులు తమకేమీ పట్టనట్టు వ్యవహరించారు. మహిళ బ్యాగ్‌లో ఉన్న కత్తెరతోనే బాధితురాలి మెడపై 8-10 సార్లు పొడిచాడని పోలీసులు గుర్తించరు. మహిళ ఎంతసేపటికీ ఇంటికీ రాకపోవడంతో ఆదివారం ఉదయం ఆమె భర్త, కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.గాలింపు చర్యల్లో భాగంగా గోడౌన్‌లో మహిళ మృతదేహం కనిపించడం, సీసీటీవీ ఫుటేజ్‌లో నిందితుడు చాంద్ అక్కడ కనిపి ంచడంతో హత్య కేసు నమోదు చేసి నింది తుడిని అదుపులోకి తీసుకున్నారు. విచార ణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడని పోలీసులు తెలిపారు. మహిళ తనను మోసం చేసిందనే కోపంతోనే ఈ అఘాయిత్యానికి ఒడిగట్టానని నిందితుడు పేర్కొన్నాడని పోలీసులు చెప్పారు

ఏపీలో అస్థిరత పెద్ద స్థాయిలో నెలకొంది: అశోక్ గజపతిరాజు

అమరావతి, నవంబర్ 22:ఏపీలో అస్థిరత పెద్ద స్థాయిలో నెలకొందని టీడీపీ నేత అశోక్ గజపతిరాజు పేర్కొన్నారు. అస్థిరత పెరగటం వల్ల అన్ని అవకాశాలు పోయి.. పొరుగు రాష్ట్రాలకంటే వెనుకబడతామని హెచ్చరించారు. పాత చట్టం తీసేసి కొత్త చట్టంతో వస్తామన్నదానికి అర్థం పర్థం లేదని విమర్శించారు. సీఎం జగన్ నిర్ణయాలతో జనానికి తీరని లోటని తప్పుబట్టారు. వికేంద్రీకరణ పేరుతో మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్ష నేతగా అమరావతిని స్వాగతించి.. అధికారం రాగానే 3 రాజధానుల మంత్రం జపిస్తున్నారని అశోక్ గజపతిరాజు విమర్శించారు.

వికేంద్రీకరణ అంటే నవ్వులాట? అని అశోక్ గజపతిరాజు ప్రశ్నించారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధిని జపించే జగన్ చేసిన అభివృద్ధేంటో చెప్పాలి? అని ప్రశ్నించారు. విశాఖలో భవనాలకు రంగులేస్తే రాజధాని అవుతుందా అని నిలదీశారు. వైసీపీ నిర్ణయాల్లో కొన్ని విషయాలు చూస్తే భయంగా వుందని ఆందోళన వ్యక్తం చేశారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.